

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

08 పేజీలు సోమవారం 27 నవంబర్ 2023 www.navatelangana.com

హింసావాద రాజకీయాలు చేస్తున్న బీజేపీ ఓడించండి





- ప్రజారాజ్య పునర్నిర్మాణం చేయండి
- 19 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి
- సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలలో విషం నింపుతూ హింసావాద రాజకీయాలు చేస్తుందని, అలాంటి బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం)జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో భువనగిరి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు పట్టణంలోని స్థానిక సాయిబాబా గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఎర్రజెండాలు చేత పట్టుకొని డప్పు వాయిద్యాలతో, కోలాటం సందడితో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అధ్యక్షతన నిర్వహించిన రోడ్‌షోలో సీతారాం ఏచూరి మాట్లాడారు. రాష్ట్రాలలో అధికార దాహంతో బీజేపీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనేసుకుంటుందని విమర్శించారు. గోవా, కర్నాటక, మధ్యప్రదేశ్,మహారాష్ట్రతో పాటు నార్త్ రాష్ట్రాలలో ఈ కొనుగోలుకు పాల్పడుతూ అధికారం కైవసం చేసుకుంటుందని, ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో అమ్ముడుపోయే వారు కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీల అభ్యర్థులేనని పేర్కొన్నారు.దేశంలో దోపిడీదారుల పాలన జరుగుతుందని, ప్రజలలో ప్రజారాజ్యం పునర్నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎన్నికలలో వారిని ఓడించే అవకాశం దొరికిందని, దాన్ని వినియోగించుకోవాలని కోరారు.భువనగిరి నియోజకవర్గానికి ఎంతో విప్లవ చరిత్ర ఉందని తెలిపారు.

7లో...

- ప్రచారానికి ఇక రెండు రోజులే
- ఏ పార్టీకి మొగ్గు చూపని ఓటర్లు
- ప్రజల నాడి తెలియక అభ్యర్థుల్లో తికమక

నేతల కందని ఓటరు నాడి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికి ఓటరునాడి తెలియక అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు.జాతీయ, రాష్ట్ర నేతలు, కేంద్ర మంత్రులు జిల్లాలో పర్యటిస్తున్నారు. అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లను వేడుకుంటున్నారు.ఈ మేరకు అభ్యర్థులు మాత్రం తమకు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.అన్ని సమావేశాలకు, సభలకు, రోడ్ షోలకు, ప్రచారాలకు ప్రజలు భారీగా తరలివెళుతున్నారు.కానీ ఏ ఒక్క ఓటరునాడీ బయటపడడం లేదు. ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారో తేలడం కష్టంగా మారింది. అందరూ గుమ్మనంగా ఉంటున్నారు.



ఈ నెల 28 వ తేదితో ప్రచారం ముగియనుంది.ఇంకా రెండురోజులే ప్రచారానికి గడువు ఉండడంతో అభ్యర్థులకు ప్రజల 'పల్స్'తెలియక తలలు పట్టుకుంటున్నారు.ఈ క్రమంలో అభ్యర్థులు తమ పార్టీకి చెందిన కార్యకర్తల ద్వారా ప్రజలు ఎటువైపు మొగ్గుచూపుతున్నారో తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జిల్లాకేంద్రంలో కేసీఆర్,మాయావతి సభలతో పాటు పవన్‌కల్యాణ్ రోడ్‌షో జరిగిన విషయం తెల్సిందే.ఈ క్రమంలో జగదీశ్‌రెడ్డిని గెలిపిస్తే జిల్లాకేంద్రంలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ

7లో...



పోలింగ్‌స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ ఎన్ బాలసుబ్రమణ్యం ఆదివారం నార్కట్‌పల్లిలోని తహసిల్దార్ కార్యాలయం, పోలింగ్‌స్టేషన్144, 148, 145, 146 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పోలింగ్‌స్టేషన్‌లో అన్ని వసతులు కలిగి ఉన్నాయా లేదా అని పరిశీలించారు. బీఎల్ఓల దగ్గర ఉన్న ఓటర్ లిస్టు, ఇప్పటివరకు ఎన్ని ఓటర్ స్లిప్పుల పంపిణీ గురింఇ అడిగి తెలుసుకున్నారు. అధికారులకు ఎలక్షన్ సంబంధించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ పద్మా, ఎంపీడీఓ యాదగిరి, ఎస్సై సైదాబాబు, ఏఈపీ ఆర్ మోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్ పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ

2

నల్లగొండ

సోమవారం నవంబర్ 27, 2023 | www.navatelangana.com



రాజ్యాంగం అందించిన ఆయుధం ఓటు: డీఆర్డీఓ కాళిందిని

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రతి పౌరునికి ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం కల్పించిందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారిని కాళిందిని పేర్కొన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చర్లపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఓటు హక్కుపై సదస్సు నిర్వహించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి. కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో డీఆర్డీవో పిడి మాట్లాడుతూ యువతులు స్వతంత్రంగా ఎదగాలని, అందుకు రాజ్యాంగం అవకాశాలు ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఓటు విలువను ఇంట్లో అందరికీ వివరించాలని అధ్యాపకురాలు హైమావతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగం - ఓటు హక్కు అనే అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు జి.స్వాతి, పి.లక్ష్మి, పాల్గొన్నారు.

'హక్కుల కోసం పోరాడే రంగన్నను గెలిపించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

చేతివృత్తిదారుల హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగన్నను గెలిపించి అసెంబ్లీకి పంపాలని చేతివృత్తుదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎమ్వి రమణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని యాదగిరి పల్లి ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్ లో చేతివత్తుదారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిదారుల సంక్షేమం కోసం అసెంబ్లీలో పోరాడేందుకు రంగన్న సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమ్మేళనంలో వృత్తిదారుల హక్కుల కోసం నిరంతరం పోరాడే జూలకంటి రంగన్నకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వృత్తిదారుల తరపున అసెంబ్లీలో తన గళం వినిపిస్తానని అన్నారు. నియోజకవర్గ సమస్యలు ప్రతిదీ తనకు తెలుసునని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వృత్తిదారులు తమ వృత్తి పరికరాలతో వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు



గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం గౌరవ సలహాదారులు నారి ఐలయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు గోపగాని వెంకన్న, మరియు నాయి బ్రాహ్మణ, వడ్డెర, కుమ్మరి, విశ్వకర్మ వృత్తిదారులు తదితర సంఘాల నాయకులు హాజరయ్యారు.

వేముల వీరేశం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని ఉరుమడ్ల, చిట్యాల పట్టణ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ స్కీములను వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా చిట్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ శేపూరి మారయ్య, పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగొని రమేష్ ఆధ్వర్యంలో పలువురు వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మార్కెట్ చెర్మెన్ కాటం వెంకటేశం, నాయకులు శేపూరి యాదయ్య, బట్టు ఐలేష్, దామనూరి అశోక్, ఎద్దుల పూరి కృష్ణ , జంపాల వెంకన్న, రేముడాల లింగస్వామి, సాగర్ల గోవర్ధన్, పాల శివ, ఎస్కే ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించండి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ పోరాట పటిమగలిగిన నాయకుడు సీపీఐ(ఎం) నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెం పల్లి సత్తయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని 11వ వార్డు మామిల్లగూడెం, ఎస్సి కాలని, ఇందిరమ్మ కాలని, రాజీవ్ గృహకల్ప, గుండ్లపల్లి ఎక్స్ రోడ్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎర్ర జెండా ముద్దుబిడ్డ ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందే విధంగా జరగాలంటే శాసనసభలో సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలుపు కోసం ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణకమిటీ



సభ్యురాలు సరోజ, 11వ వార్డు శాఖ నాయకులు పనస చంద్రయ్య, మారయ్య, యాదయ్య, వెంకన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన పోరాడే రంగన్నను గెలిపించాలి



నవతెలంగాణ-మాడుగులపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ ఐకేపీ కేంద్రంలో ఆదివారం రోజు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల సమస్యలపై అసెంబ్లీలో గొంతుక వినిపించే జూలకంటి రంగన్నకు కార్మికులు ఓటు వేయాలని కోరారు. జూలకంటి రంగారెడ్డి గత మూడు పర్యాయాలు మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికై విశేష కృషి చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, కార్మికుల సమస్యలపై సీఐటీయూ కార్మిక సంఘాలు అనునిత్యం పోరాడుతున్నాయన్నారు. కార్మాక, కర్షకులంతా జూలకంటి రంగారెడ్డి కి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను, గ్రామ శాఖ కార్యదర్శి బంటు రాజు పాల్గొన్నారు.

మర్రిగూడ తహసీల్దార్‌గా బక్క శ్రీనివాసులు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల నూతన తహశీల్దార్‌గా బక్క శ్రీనివాసులు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం నుండి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలను పాటిస్తూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ యనకు ముందు ఇక్కడ తాసిల్దార్ గా పనిచేసిన మంచిరెడ్డి మహేందర్ రెడ్డి అక్రమ సంపాదన కేసులో ఏసీబీ అధికారులకు చిక్కి సస్పెండ్ అయిన విషయం తెలిసిందే.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని తూర్పు తండా, మర్రిగూడ గ్రామాలలో ఆదివారం మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పొనుగోటి శేఖర్, అశోక్,ఎడ్ల ముత్తయ్య, పగడాల అంజయ్య, వెంకటంపేట చంద్రయ్య, నరసింహ, హరికృష్ణ పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడలో సీతారాం ఏచూరి రోడ్‌షో

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి మద్దతు తెలుపుతూ నేడు మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రోడ్‌షోలో పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు నియోజవర్గంలోని మాడుగుపల్లి వద్ద సీపీఐ(ఎం) కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలకనున్నారు. 2,000 బైకులతో భారీర్యాలీ నిర్వహించనున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్‌చౌక్ వరకు రోడ్డు షో నిర్వహించనున్నారు. రాజీవ్‌చౌక్ వద్ద కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించనున్నారు. ఈ మీటింగ్‌కు సీపీఐ(ఎం) శ్రేణులు పెద్దఎత్తున జనసమీకరణ చేస్తున్నారు. నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై రోడ్‌షోను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

నవతెలంగాణ-పెద్దవూర

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుకోవాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అజ్మీరా రమేష్ సూచించారు. ఆదివారం రాత్రి మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చేస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు మందు, డబ్బు, వస్తువులు పంచినట్టయితే సివిజిల్ యాప్ ద్వారా గాని, 1950, 100నంబర్ లకు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామప్రజలు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

నవతెలంగాణ-మిర్యాలగూడ

బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, సామాజికవేత్త జాడి రాజులు అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును పురస్కరించుకొని మిర్యాలగూడలోని అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగ పీఠిక ప్రతులపై ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం అపహస్యం పాలు అయ్యేలా ఎన్నికల్లో మద్యం, డబ్బులు ఏరులై పారడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలదండ చేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల శ్రీనివాస్ సామాజికవేత్త జ్వాల వెంకటేశ్వర్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్ యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు తిరుపతి నాయక్, రావిరాల అంజయ్య, ప్రజాసైన్స్ వేదిక జిల్లా నాయకులు సుదర్శన్ ఉన్నారు.

బొజ్జ చిన్నవెంకులును గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం నేరేడ గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థిదశ నుంచి కూలీలు, రైతుల సమస్యలపై ఆందోళనలు చేసి పరిష్కార ,అవగాహన కలిగిన కమ్యూనిస్టు అభ్యర్థిని అత్యధిక ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్ ఐతరాజు అంజయ్య, కల్లూరి లక్ష్మయ్య ,సంకోజు నరసింహ చారి, సిలివేరు బిక్షం, వేణు, క్షత్రియ భారతమ్మ లక్ష్మి చారి పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-పెద్దవూర

కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. మండల పరిధిలోని నయినవాని కుంటగ్రామంలో ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు కూన్ రెడ్డి రాఘవరెడ్డి వాసికర్ల వినయ్ రెడ్డి, ఉపసర్పంచ్ వాసికర్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాస్ రెడ్డి, జానారెడ్డి, వార్డు మెంబర్ బొల్లిగొర్ల లింగయ్య సైదిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
సూర్యాపేట
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

ఇమామ్, మోజిన్ల సమస్యల పరిష్కారానికి కృషి

●ఆలిండియా మిల్లీ కౌన్సిల్ నోమాని ముఫ్తి అబ్దుల్ కాఫి అస్సార్

నవతెలంగాణ-సూర్యాపేట

మసీద్‌లలో పని చేసే ఇమామ్,మోజిన్ల సమస్యల పరిష్కారానికి యూనియన్ పనిచేస్తుందని ఆలిండియా మిల్లీ కౌన్సిల్ నోమాని ముఫ్తి అబ్దుల్ కాఫి అస్సార్ అన్నారు. ఆదివారం స్థానిక ఖమ్మంరోడ్డులో గల మాగ్ఫిర మసీద్‌లో జరిగిన ఇమామ్, మౌజిన్ యూనియన్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ పథకాల గురించి ఇమామ్, మౌజిన్లు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్, లోన్ ,రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డులు, పెన్షన్‌కార్డులు లాంటి మరెన్నో పథకాలు ఇమామ్, మోజిన్లకు లాభం చేకూరే విధంగా ఉండాలని కోరారు. ఇస్లామిక్ చిట్టి ద్వారా వారు ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్నారు.ఇదిగాక ఇమామ్, మోజిన్లకు ప్రత్యేక కార్డు ఏర్పాటు చేసి తద్వారా అన్ని గృహోపకరణాలను హోల్‌సేల్ ధరలకే పొందేవిధంగా చేయాలని కోరారు. బైతుల్‌మాల్‌లో డబ్బులు జమ చేసి వాటి ద్వారా కాలానుగుణంగా అత్యవసర పరిస్థితులలో పనికి వచ్చే విధంగా ఉపయోగించేలా కృషి చేయాలన్నారు. చెప్పిన విషయాలపై సమావేశంలో అందరూ సంతృప్తి చెంది ఏకీభవిస్తున్నట్టు సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం అందరూ కలిసి అబ్దుల్ కాఫీ అస్సార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మౌలానా రఫీ ఉద్దీన్ ఇమామ్ వా ఖతిబ్ మజ్జిదే బిలాల్ బిలాల్,మౌలానా అమ్మార అబిద్ హుస్సామీ ఇమామ్ వా ఖతిబ్ మదీనా మజీద్,ముఫ్తి అబ్దుల్ నాఫీ ఉసామా అల్ సాది ఇమామ్ వా ఖతిబ్ మజ్జిదే మాగ్ఫిరా,మౌలానా అబ్దుల్ వాసి సుమామా ఇమామ్ వా ఖతిబ్



మజ్జిదే అజిజా ఖాసీం,మౌలానా యాసర్ అబ్రార్ ఇమామ్ వా ఖతిబ్ మజ్జిదే ఆరిఫా,మౌలానా ఫైసల్ ఇమాం వా ఖతిబ్ మజ్జిదేఫాతిమా,ముఫ్తి అబ్దుల్ కాఫీ అస్రార్ రెహమాన్ ఇమామ్ వా ఖతిబ్ మజ్జిదే యుసుఫియా,మౌలానా అబ్దుల్ గఫార్ సబిలి ఇమామ్ వా ఖతిబ్ మజ్జిదే మల్కాపూర్,హాఫిజ్ గుల్ రేజ్ ఇమామ్ వా ఖతిబ్ మజ్జిదే కౌసర్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ సీనియర్ లీడర్

నవతెలంగాణ-పాలకవీడు

బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సీనియర్ లీడర్ జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. 2018 శాసనసభ ఎన్నికల తర్వాత హుజూర్నగర్‌లో జరిగిన ఉపఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డికి ఎన్నికల వ్యూహకర్తగా ఉండి, కుడి భుజంలా కొనసాగారు. తరువాత కాలంలో శానంపూడికి దూరమైన ఆయన ఆ పార్టీలోనే కొనసాగుతూ అసమ్మతినేతగా ఉన్నారు. ఈమధ్య కాలంలోనే ఆయన్ను స్వయంగా కేటీఆర్ రంగంలోకి దిగి బుజ్జగించారు. హుజూర్నగర్‌లో శానంపూడి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించాలని కోరారు. కొన్ని రోజులు శానంపూడి వెంట ప్రచారం నిర్వహించిన ఆయన అసంతృప్తికి లోనయ్యారు. ఆదివారం హస్తం గూటికి చేరి అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి వెంట ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇతని స్వస్థలం పాలకీడు మండలం సింగారం గ్రామం కావడంతో నియోజకవర్గంతో పాటు, మండలంలో ఆయన పార్టీ మార్పుపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! మాక్లయింటు అయిన M/s స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యాపేట బ్రాంచి సూర్యాపేట గారి సూచనల మేరకు ఈ బహిరంగ ప్రకటన ఇవ్వనైనది.

మాక్లయింటు అయిన M/s స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యాపేట బ్రాంచి గారిని పాత సూర్యాపేట గ్రామ కాపురస్తురాలు అయిన తన్నీరు వినోద హౌసింగ్ లోన్ గురించి సంప్రదించగా ఈ క్రింది షెడ్యూలు ఆస్తిలోని లింక్ డాక్యుమెంట్ (దస్తావేజు) ఫోటో కాఫీలు(జిరాక్స్) తీయించుకొని సూర్యాపేట నుండి పాత సూర్యాపేటకు ఆటోలో వస్తుండగా మార్గమద్యలో ఒరిజినల్ దస్తావేజు నెం॥ 94/2006 దస్తావేజు పోయినది అని అవి ఎంత వేతికినను సదరు దస్తావేజు దొరకలేదు అని తెల్పినారు. శ్రీమతి తన్నీరు వినోద గారి లింక్ డాక్యుమెంటు అయిన నెం॥ 94/2006 దస్తావేజు ఎటువంటి ప్రభుత్వ రంగ, ప్రవేటు రంగ బ్యాంకులలో, వ్యక్తుల దగ్గర గాని తనఖా పెట్టలేదు అని మరియు సదరు దస్తావేజు ఆస్తిపై ఎటువంటి సివిల్ కేసులు గాని లేవని తెల్పినారు.

కావున ఈ ప్రకటనలో తెల్పిన షెడ్యూలు భూమిగాని దస్తావేజు నెం॥ 94/2006లపై ఎవ్వరికైన ఏమైన క్లయిములుగాని ఇతర లావాదేవీలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) రోజులలో ఎవ్వరికైనను అభ్యంతరములు ఉన్నచో తెలియజేయగలరు. లేని యెడల తదుపరి అభ్యంతరములు తెల్పినను చెల్లనేరవు మరియు మా క్లయింటు ఋణము మంజూరు చేయుటకు ముందుకు సాగిపోగలరు.

షెడ్యూలు ఆస్తి

జిల్లా రిజిష్టార్ నల్లగొండ, సబ్ రిజిష్టార్ సూర్యాపేట వారి జురిస్ డిక్షనులోనూ, జిల్లా పరిషత్ నల్లగొండ, మండల పరిషత్ చివ్వెంల, గ్రామపంచాయతి కుడకుడ, కుడకుడ రెవిన్యూ గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 366 మింజుంలె విస్తీర్ణము ఖాళీస్థలము 100 చ.గ.లు స్థలము 100 చ.గ. సరియగు 83.61 చ.మీ, లు గలది. ప్లాటు నెంబర్ 21 ఉత్తర సగ భాగము ఈ దిగువ హద్దులు కలిగియున్నది.

హద్దులు : తూర్పు : ప్లాటు నెంబర్ 2.
పడమర : 30 పీట్ల రోడ్డు,
ఉత్తరము : ప్లాటు నెంబర్ 22
దక్షిణం : ప్లాటు నెంబర్ 21 కీర్తి లతాశ్రీ దక్షణసగభాగము.

ఎం. ఈశ్వర్ కుమార్,
అడ్వకేట్
సెల్ : 9848198669

గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-అర్వపల్లి



బీఆర్‌ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఆ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మండలంలోని కోడూరు గ్రామంలో మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్, కుంచమర్తి గ్రామంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, మండలకేంద్రంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మొరిశెట్టి ఉపేందర్, కొమ్మాల గ్రామంలో పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తిమ్మాపురంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కడారి నరేష్ గ్రామ సర్పంచ్ బైరబోయినసునీత రామలింగయ్య, పులిచెర్ల ప్రభాకర్, దావులగోపాల్, చిల్లంచర్ల విద్యాసాగర్,ఆవుల నాగరాజు, కడారి రాంబాబు, ఆనగందుల వెంకన్న, సాయిని మధు ,వేముల మధు పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25 th September, 2018,of Hon'ble supreme Court in WP (Civil)No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr)

Name and address of Candidate : **KIRAN VANGAPALLI**
H.NO.1-1-119/7/C/20/6 SURYAPET (V)
SURYAPET (M) **SURYAPET District**

Name of political party : **REPUBLICAN SENA PARTY**

Name of Election : **GENERAL ELECTION TSLA-2023**

Name of the Constituency : **91- SURYAPET ASSEMBLY CONSTITUENCY**

I KIRAN VANGAPALLY a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal cases

SL NO	Name of court	Case No and dated	Status of Cases (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Assistant Sessions Judge court Suryapet	SC No. 501/2022	Pending	Sec.cr.no.32/2022 U/S 417,376 IPC of Suryapet II Town P.S

(B) Details about cases of conviction for criminal offences

Sl no	Name of court & dates of orders	Description of office (s) and punishment imposed	Maximum punishment imposed
Nill	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- KIRAN VANGAPALLI
91- SURYAPET CONSTITUENCY

Format C-1

Declaration about criminal cases

[As per the Judgment dt. 25th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr].

Name and address of Candidate: **ASHAMALLA RAVI PRASAD,**
H.No.1-88,Sangem(Village),Thungathurthy(Mandal),
suryapet district. Telnagana pin:508224

Name of Political Party : **INDEPENDENT**
Name of The election : LEGISLATIVE ASSMEBLY
Name of the Constituency : 96-THUNGATHURTHI (SC)

I ASHAMALLA RAVI PRASAD, A candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SI.No	Name of the court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1-Prl.Junior Civil Judge Court Suryapet	FIR No.165/2019 Dt. 25-09-2021	Summons	IPC 457, 380
2	Junior Civil Judge Court Thungathurthi	FIR No. 35/2021 Dt.13-07-2021	Examination	IPC 457, 380
3	Junior Civil Judge Court Thungathurthi	FIR No.08-2021 Dt. 27-02-2021	Summons	U/S.354-D, 504, 323R/W34 IPC
4	Junior Civil Judge Court Thungathurthi	FIR No.33/2021 Dt. 30-10-2021	Examination	IPC 379, 34

(B) Details about cases of conviction for criminal offences

SI.No	Name of the court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).

Name and address of candidate : **NOONE SURESH**
S/o EDDAIAH , Thurpupally Village, Devarakonda mandal, Nalgonda District.
Name of the political party :**VIDHYARTHULA RAJAKIYA PARTRY**
(Indipendent candidates should write "Independent" here)
Name of the election :**General E lection T S L A - 2023**
Name of the constituency : **93- MUNUGODU constituency**

I NOONE SURESH (name of candidate), a candidate for the above mentioned election, declare for publication of information. The following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.	Name of court	case no. and date	Status of case(s)	Sections (s) of Act concerned and brief description of offence(s)
1	J.F.C.M.COURT DEVARAKONDA	C.C.NO. 919/2023	SUMMONS	U/S 341,384, 506 R/W 34 IPC

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of court & dates of orders	Description of offence (s) and punishment imposed	Maximum punishment imposed
1	Not Applicable	NO	NO
2	Not Applicable	NO	NO
3	Not Applicable	NO	NO

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/-
(NOONE SURESH)

ఎర్రజెండాతోనే అభివృద్ధి సాధ్యం



● సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-గరిడేపల్లి

ఎర్రజెండతోనే అభివృద్ధి సాధ్యమని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు. ఆదివారం ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ అధ్యక్షతన గరిడేపల్లి, కల్మల్ చెరువు, అప్పన్నపేట కీతవారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జనందిన్న మీదుగా సాగించి ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎవరికోసం జరిగిందో ఒకసారి గుర్తు ఎచ్చుకోవాలన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరగగా క్రమేది అది వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రూపాంతరం చెందిందన్నారు. ఈ సందర్భంగా లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన ఘనచరిత్ర కమ్యూనిస్టులడన్నారు ఈ గ్రామంలో జూలకంటి రంగారెడ్డి ఆరిబండి లక్ష్మీనారాయణ ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం)బలోపేతం కోసం కృషి చేశారన్నారు. అలాంటి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయమని వారసత్వంతో వారి అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. అందుకే గ్రామ పాల్గొన్నారు. గ్రామాన కుటీర పరిశ్రమల ఏర్పాటు చేసి మహిళలకు కలిక "పోరాటం చేస్తున్నామన్నారు.. విద్యా సంఘం పోరాట ఫలితంగానే మహిళలకు పొదుపు సంఘాలు గ్రూపులు ఏర్పాటు చేశారన్నారు. రు చంద్రబాబు వంటి నాయకులు చేసిన పోరాట ఫలితమే ద్వారా గ్రూప్ సంఘాటన్నారు. అలాంటి పోరాట చరిత్ర ఉన్న పార్టీ సీసీఐ(ఎం) మాత్రమేనన్నారు. అందుకే ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ఏకలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి గీత కార్మికుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల నాయకులు తుమ్మల సైదయ్య బొల్లిపల్లి శ్రీనివాస్ అమలవరపు నాగయ్య ప్రధాన సైదులు కవులమ్మ నాగమణి సాయి మహేష్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



[illegible] నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి 141 గ్రామపంచాయతీలలో ఉన్న పలు సమస్యలను తీర్చి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. పార్టీలో చేరిన వారిలో అమరవరం గ్రామం నుండి వైస్ ఎంపీపీ సింగతల సైదమ్మ ఆదినారాయణ రెడ్డి గరిడేపల్లి మండలం బోలిశెట్టి గూడెం నేరేడుచర్ల మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీ మఠంపల్లి మండలం నుండి బాలాజీ నాయక్ కొండా నాయక్ గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామం నుండి పలువురు ఉన్నారు. వాటికి ఆకర్షితులై పార్టీలో పలువులు చేరుతున్న టైం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టులతోనే సమస్యలు పరిష్కారం

● సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మర్రిగూడెం, ఇందుగుల, దాచారం గ్రామాలలో గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల తోటి ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని చట్టసభల్లో కమ్యూనిస్టులను పంపిస్తే ప్రజల సమస్యపై పోరాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు తెలియజేశారు. నల్లగొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి సాధించామని చెప్పుకుంటున్న అభివృద్ధి మా కమ్యూనిస్టుల పోరాటం వల్లనే జరిగిందని,కార్మికుల,కర్షకుల సమస్యలపై అవగాహన ఆలోచన కమ్యూనిస్టులకి ఉంటుందని వాటి పరిష్కారానికై ప్రభుత్వం ముందు కొట్లాడి మరి మేము ప్రయత్నం చేస్తామని కావున నవంబర్ 30 వ తారీకు న జరగబోయే ఎన్నికలలో డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా అభివృద్ధి కోసం పాటుపడే వారికి మద్దతు ఇచ్చి మీ సహకారం అందించి సుత్తి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని వారిని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర కన్నయ్య, జాయింట్ సెక్రెటరీ పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి అశోక్ రెడ్డి, నగిరి కృష్ణయ్య, చారి, రవి, రాజా,కమలమ్మ, సాలింద్ర పద్మ తదితరులున్నారు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీని అధికమెజార్టీతో గెలిపించండి

● రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్‌రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్‌రావు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లోమల్లులక్ష్మీని గెలిపించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని, రైతులకు భూమి దక్కకుండా, భూమి హక్కులు లేకుండా నల్ల చట్టాలు తీసుకువచ్చిన మోడీ విధానాలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టేయన్నారు.గిట్టుబాటు ధర, మద్దతు ధరలు ఇవ్వకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కౌలు రైతులకు గుర్తింపు లేదని, రైతులకు రక్షణ లేదన్నారు.మార్కెట్ సౌకర్యాలు కల్పించకుండా మిల్లర్, దళారులకు దోచిపెడుతున్నారని, రైతులకు నష్టం కలిగించనున్న సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదన్నారు.బీజేపీ మోడీ సర్కార్ బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వాలు రైతులపై భారాలు మోపుతున్నాయన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్,వంటగ్యాస్ ధరలు ఆకాశాలన్నంటుతున్నాయని తెలిపారు.కార్మిక, కర్షక ,ఉద్యోగ, ఉపాధ్యాయ, ఆశావర్కర్, అంగన్వాడీ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పోరాటం నిర్వహించిన మల్లులక్ష్మీని అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంతప్రకాష్,మండల కార్యదర్శి సిరికొండ శ్రీను,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శి అల్వాల శ్రీధర్, పాలకూరి రాములమ్మ,బొప్పన రాణమ్మ, నందమూరిబాబురావు, సుంకర వెంకటేశ్వరరావు, కర్నాటి మురళి,రామ్మూర్తి, మర్రి వెంకటమ్మ, భద్రయ్య పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలవబోతున్నాం

● ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-పాలకీడు



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రాబోతుందని నల్గొండ ఎంపీ, హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పాలకీడు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ప్రజలకు పలు హామీలను ఇచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టబోతున్నారని జోష్యం చెప్పారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించిన ఆయనకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గుడు గుంట్ల పాలెం, పాలకవీడు, బెట్టెగూడెం, హన్మయ్యగూడెం, జాన్ పహాడ్,దర్గా కాల్మెట్ తండ, శున్యపహాడ్, బత్తల పాలెం గ్రామా లలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జాన్ పహాడ్ గ్రామంలో భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఉత్తమ్ కి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వి సుబ్బారావు, ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, జెడ్పీటీసీ మాలోథ్ మోతిలాల్ నాయక్, జిల్లా నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, సైదనాయక్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, ఎంపిటిసి లు ఉపేందర్ రావు, రమావత్ కవిత నీమ నాయక్, బానిత్ విజయ వెంకట్, సర్పంచ్ లు కృష్ణ,నరసింహ,నాయకులు సప్పిడి నాగిరెడ్డి, సందీప్, సుబ్బు గౌడ్, శ్రీకాంత్, శేషు, నాగరాజు పాల్గొన్నారు.



అభివృద్ధి చేస్తున్న ఆశీర్వదించండి

● ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో పలు వార్డులలో ప్రచారం నిర్వహిస్తూ ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నారని సంక్షేమ విషయంలో అధినేత కెసిఆర్ రాజీపడే ప్రసక్తి లేదని పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. నియోజకవర్గం మనకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నాకు రెండోవసారి అవకాశం ఇచ్చినందున మీరందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి నవంబర్ 30 న కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు...ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పట్టా అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచాడు

● కాంగ్రెస్ సాగర్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



ఇంటికోక ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను కేసీఆర్ నిట్ట నిలువున ముంచాడని కాంగ్రెస్ సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ అన్నారు. ఆదివారం అనుముల మండలంలోని పలుగ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ గిరిజనులకు మీటర్ పెట్టి కరెంట్ బిల్లులు వసూలు చేస్తుందని, తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి ఇల్లు బిల్లులు, నల్లా బిల్లులు వసూలు చేస్తూ, గిరిజనులను నయా వంచనీయంగ మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చిందని, పదేండ్లయినా కేసీఆర్ ఒక్క ఇళ్లకూడా ఇవ్వలేదన్నారు. మీడియా సాక్షిగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తానని, గిరిజన బంధు ఇస్తానని, మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయొద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజా ఆదరణ ఊహించనంత అనూహ్యామైన స్పందన ఉందని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మీద కోపంగా ఉన్నారని, నియోజకవర్గం ఏం ఎల్ ఏ అనుచరులు చేస్తున్న ప్రతి పనిని ప్రజలు గమనిస్తు, ప్రజలు విసుగు చెందారని తెలిపారు.

c m y k

పోరాడే నాయకుడిగా నన్ను అసెంబ్లీకి పంపండి

● సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోరాడే నాయకుడుగా నన్ను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు.



ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పి జంపు శాంతినగర్ అశోక్ నగర్ ఇస్లాపురం కూరగాయల మార్కెట్ ఆయా షాపింగ్ మాల్ లలో విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు పనిచేసే నాయకుని ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని ఎన్నికల్లో సునామీల తీర్పు రాబోతుందని చెప్పారు తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు టిఆర్ఎస్ అభ్యర్థి తాను అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆరోపించారు సేవ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజలను మోసం చేసినందుకు చూస్తున్నాడని వార్డును అభివృద్ధి చేయని నాయకుడు ఎమ్మెల్యేగా ఏం పని చేస్తాడని విమర్శించారు డబ్బు బలంతో గెలవాలని చూస్తున్న నాయకులను ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ధన బలం ముందు ప్రజాబలం గెలుస్తుందని చెప్పారు తన గెలుపును ఎవరు ఆపలేరని వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేసి అధిక మెజారితో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని ప్రభుత్వ మెడలు వంచి నియోజవర్గ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, నజీర్, రాజారత్నం, సాబేర్ అలీ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

గణనీయమైన అభివృద్ధి సాధించాం

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించి రాష్ట్రంలోనే వరి ధాన్యం పండించంలో మిర్యాలగూడ ప్రాంతం నెం.1గా నిలిచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ మండలం హట్యాతండా, చింతపల్లి, కేశ్యాతండా, ఎఫ్‌సీఐతండా, వాల్యతండా, బోట్యానాయక్‌తండా, మహేశ్వరపురం, వెంకటాద్రిపాలెం, దుర్గానగర్, కేశవానగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ ప్రగతి యాత్ర జరిగింది. ఆయా ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లోని అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కదలివచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మారుమూల పల్లెలు, గిరిజన తండా కళకళలాడుతున్నాయన్నారు. సంక్షేమాభివృద్ధి కొనసాగడానికి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమ రేందర్‌రెడ్డి ఎంపీపీ నూకల



సరహన్మంతెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, గడగోజు ఏడుకొండలు, పీసీకె. ప్రసాద్, ధీరావత్ లచ్చిరాం, బారెడ్డి అశోక్‌రెడ్డి. బాణావత్ లలితసక్రం, మద్దెల శ్రీలత, ఆకుమర్తి గణేష్, ధీరావత్ లక్ష్మీ, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)తోనే సమగ్రాభివృద్ధి

● ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ(ఎం)తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులుతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం అంటేనే కమ్యూనిస్టులకు అడ్డా అని, కమ్యూనిస్టు ఎమ్మెల్యేలతోనే ఇప్పటివరకు అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు, ధర్మారెడ్డి కాలువ పిల్లాయిపల్లి కాలువను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమి జరగలేదని ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పి సిపిఐఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులను బలపరుస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నాటి కాంగ్రెస్ నేటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దశాబ్దాలుగా ప్రజాసమస్యలపరిష్కారంకోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) గెలిపించాలని మనవి చేశారు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తాం అని చెప్పారు. సమభావన మహిళా సంఘాల సభ్యులకు రావాల్సిన వడ్డీలేని రుణాలు, ఉచిత గ్యాస్ అందించడానికి కృషి చేస్తామన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకలుగా ఏర్పాటు చేయిస్తాం. ప్రతి మండల కేంద్రంలోపిహెచ్సీ ఆస్పత్రిని 40 పడకలుగా ఏర్పాటు చేస్తాం. 24 గంటలపాటు వైద్య సదుపాయంఅందుబాటులోకి తెస్తాం అని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు ఎస్కార్ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల మాజీ కార్యదర్శి గాలి నరసింహ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మ్ మహేష్ శాఖ కార్యదర్శులు దండు నాగరాజు,



నర్సిరెడ్డి, బుల్లెద్దు సైదులు ,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఆమనగంటి గోపినాథ్, అంతటి సత్యనారాయణ దండు శ్రీను మాడగొని సైదులు దండు శంకరయ్య బొడ్డుపల్లి శంకరయ్య, కల్లూరి యాదమ్మ, కుమ్మరి పద్మ, రేగట్టే రాజశేఖర్ రెడ్డి, కత్తుల రవి, చిక్కుల శంభు లింగం తదితరులు పాల్గొన్నారు

ఉప్పల మల్సూరు వారసత్వాన్ని కొనసాగిస్తా

● సీపీఐ(ఎం) కోదాడ అభ్యర్థి మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ-మోతె



కోదాడ ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే ఉప్పలమల్సూరు వారసత్వాన్ని కొనసాగిస్తానని సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు ఓటర్లకు పిలుపునిచ్చారు ఆదివారం మండలపరిధిలోని ఇవాళపురం, నాగయ్యగూడెం, మామిళ్లగూడెం, రాఘవపురం, మండలకేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం వలన ప్రజాసమస్యలు చర్చకు రావడం లేదన్నారు.ప్రశ్నించే గొంతుకలు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాలు, దళిత, గిరిజనప్రజల సమస్యలపై గళం విప్పుతానన్నారు.ఒకసారి తనకు అవకాశం ఇస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.మోతె మండలకేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు జి.ఏసు,కిన్నెరపోతయ్య, బూడిదలింగయ్య, నాగంమల్లయ్య, నాయకులు జంపాల స్వరాజ్యం, వెలుగు మధు, చేగువేరా, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీను, అందం వెంకటమ్మ, నాగమ్మ,ఎస్కె.జనాబి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

ననవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో శనివారం రాత్రి భారీగా బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం గెలిచి హ్యాట్రిక్ కొట్టబోతుంది మునుగోడులో కచ్చితంగా నేను గెలుస్తున్నాను మిగతా అభివృద్ధి పనులు మరింత చేసుకుందామని కార్యకర్తలకు చెప్పారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ రైతుబంధు సాయాన్ని ఆపాలని చూసిన పైన ఆదేవుడు కరుణించాడన్నారు.రేపటినుండి మీయొక్క ఖాతాలో టింగుటింగున డబ్బులు పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క శ్రీనివాస్,మండల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీకాంత్ వార్డు సభ్యులు బోయిని నరసింహ యాదవ్,బండ్ల భాగ్యమ్మదోర్నాల సత్తయ్య,చెక్క రాములు,దోర్నాల నరేష్,బండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది కార్మిక సంక్షేమ ప్రభుత్వం

● భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా

● మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



దేశ ప్రజలు అబ్బురపడేలా సూర్యాపేటను అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని పలు ఫంక్షన్‌హాళ్లలో జరిగిన కార్మిక, కుల, వృత్తి, ఉద్యోగ, వ్యాపారసంఘాలతో పాటు సబ్బండ వర్గాలు ఆత్మీయ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కార్మికులకు చేతినిండా పని.. కడుపునిండా తిండి పెడుతున్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు.కేసీఆర్ పాలనలో అన్ని రంగాలకు ప్రాధాన్యం లభించిందన్నారు.రోజురోజుకు విస్తరిస్తున్న సూర్యాపేట పట్టణం, రాబోయే ఐదేండ్లలో ఉన్న పట్టణానికి రెండింతలవ్వడం ఖాయమన్నారు.సూర్యాపేటలో అదుపులో శాంతిభద్రతల కారణంగానే ప్రపంచ స్థాయి వ్యాపార సంస్థల పట్టణానికి క్యూ కడుతున్నాయన్నారు. గతంలో సూర్యాపేటలో వ్యాపారాలు చేసుకోవాలంటే బెదిరింపులు, రౌడీ మామూళ్లతో వ్యాపారులు పారిపోయేవారన్నారు.మళ్లీ అదే నాయకుడు తనకు ఓటేయాలని ప్రజలలోకి రావడం హాస్యాస్పదమన్నారు.పొరపాటున ఓటు వేస్తే మళ్లీ పాతరోజులు పునారవృతం కావడం ఖాయన్నారు.ఆత్మీయ సమ్మేళనాలతో తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మరోసారి అవకాశం ఇస్తే మునుగోడు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి అజ్జాలపురం, ఎర్రగండ్లపల్లి, రాంరెడ్డిపల్లి, కుదాభక్షపల్లి, అంతంపేట, గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తను మునుగోడు ప్రాంత బిడ్డనని తన చివరి శ్వాస వరకు గెలిచినా, ఓడినా మునుగోడు ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతనన్నారు. తను గెలిచిన తర్వాత అభివృద్ధి చేయకపోతే మళ్లీ ఎలక్షన్లలో మిమ్మల్ని ఓట్లు అడగడానికి రాను అని రాంరెడ్డిపల్లి బొడ్రాయి మీద ఒట్టేసి చెప్పారు. లక్ష్మణపురం, శివన్నగూడ రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించి రుణం



తీర్చుకుంటానని అన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఓటర్లు, ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలి: ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట



ఎన్నికల నేపథ్యంలో 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల రోజైన 30వ తేది సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48 గంటల నిబంధనలు అమలు చేస్తున్నామని ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48 గంటల నుండి నిబంధనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కాని వారు గ్రామాల్లో, వార్డుల్లో ఆశ్రయం తీసుకుని ఉండరాదని వివరించారు.హోటళ్లు, లాడ్జిలలో కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దని, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించొద్దన్నారు.ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలని తెలిపారు.దీనిలో భాగంగా 72 గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసు తనిఖీలు నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాలు, వార్డులో నిఘా ఉంచుతున్నామని పేర్కొన్నారు. కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పారామిలిటరీ సిబ్బందితో గ్రామాల్లో ఏరియా డామినేషన్, ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కటినచర్యలు తప్పవని హెచ్చరించారు.

సోషల్ మీడియా వేదికగా..

కొత్త పుంతలు తొక్కుతున్న ఎన్నికల ప్రచారం

- **సునీత, ఐలయ్య మధ్యపోరులో గెలుపుపై ఎవరి ధీమా వారిదే**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి. సునీతామహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల. ఐలయ్య ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో నియోజకవర్గంలో మాటలే తూటాలై యుద్ధవాతావరణమే నెలకొంది. శాసనసభ ఎన్నికలలో గెలుపుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎవరి ధీమా వారిదే, ఒకవైపు ఎన్నికల తేదీ 30 దగ్గరికి వచ్చేసింది.నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే గొంగిడి. సునీత,డీసీసీబీ చైర్మెన్ గొంగిడి. మహేందర్‌రెడ్డి మేమే గెలుస్తున్నామని వాట్సాప్ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల. ఐలయ్య, ఏ. సంజీవరెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి.నర్సింహులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఒకసారి అవకాశం ఇవ్వండంటూ వాట్సాప్ సోషల్‌మీడియా వేదికగా ప్రజలను కోరుతున్నారు.నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సునీత చేసిందేమీలేదంటున్నారు.నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా, బీర్ల ఐలయ్య పేద ప్రజలకు కరోనాసమయంలో నిత్యావసర సరుకులు అందజేశారని ,ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వివరిస్తున్నారు మరోవైపు ఎమ్మెల్యే. సునీత,డీసీసీబీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి స్వాతంత్ర్యం సిద్ధించాక దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ 11 సార్లు గెలిచి ప్రజలను పట్టించుకోలేదని, నాపై పోటీ చేస్తున్న అభ్యర్థి అసత్య ప్రచారాలు చేస్తూ నీలాపనిందలు వేస్తున్నాడని గొంగిడిసునీత ఆరోపిస్తున్నారు.ఆలేరు మండలం కొలనుపాక, బైరాన్‌నగరం, రాఘవపురం, రాజనగరం, పటేల్‌గూడెం ,గుడ్లగూడం, శ్రీనివాసపురం, శివలాల్‌తండాలలో ఇటీవల ఎమ్మెల్యే సునీత విస్తృత ప్రచారం నిర్వహించారు. నేను నీతికి మారుపేరు, అవినీతికి పోలేదు, నా భర్త మహేందర్‌రెడ్డి సహకారంతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు.ప్రయివేట్ కంపెనీల ద్వారా ఉద్యోగాలకు కల్పించాలని తెలిపారు. గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న యువతకు ఉచితంగా కోచింగ్, భోజన వసతి కల్పించి, పుస్తకాలు పంపిణీ చేశానని గుర్తు చేశారు.బీసీబంధు, దళితబంధు తరహాలో గౌడబంధు పథకం ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళిక రూపొందించారన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు బూడిద. భిక్షమయ్య గౌడ్ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి సుధగాని హరి శంకర్‌గౌడ్, ఎమ్మెల్యే కి గెలుపు కోసం ప్రతి ఒక్కరు వేయడంతో పాటు వారి చుట్టాలు, స్నేహితులతో ఓటు వేయించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎమ్మెల్యే సునీత ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందన్నారు.మూడోసారి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సీతారాం ఏచూరి రోడ్‌షోకు తరలి వెళ్ళిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలో ఆదివారం నిర్వహిస్తున్న ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రోడ్‌షోకు రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో భువనగిరికి తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడారు.చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండాలని, వారిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జల్లెల పెంటయ్య, కూరెళ్ళ నర్సింహాచారి, బోయినిఆనంద్, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ నర్సింహ, గొరిగె స్వాములు, కందుల హనుమంతు, బల్గురి అంజయ్య, గన్నెబోయిన విజయ భాస్కర్, కల్లూరి నగేష్, భావండ్లపల్లి బాలరాజు, ఆముద ఆంజనేయులు, గాదె నరేందర్, లెనిన్, పులిభిక్షం, మెట్టుశ్రవణ్, రాసాల రమేష్ పాల్గొన్నారు.



పోలింగ్ నిర్వహణలో అధికారులు 100 బాధ్యతలు నెరవేర్చాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పోలింగ్ నిర్వహణలో అధికారులందరూ 100శాతం తమ బాధ్యతలను నెరవేర్చాలని, ప్రశాంతంగా పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ సీఎస్ మహేశ్వరన్, పోలీస్ అబ్జర్వర్ విపుల్‌కుమార్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ సూచించారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజుకు 72 గంటల ముందు నుండి చేపట్టాల్సిన విధులపై నోడల్ బృందాలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వైలెన్స్, వీడియోవివింగ్ బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టాలని, హోటళ్లు, విశ్రాంతిగృహాలు, బస్, రైల్వేస్టేషన్లు, చౌర్టీ మొదలైన వాటిలో తనిఖీలు నిర్వహించాలన్నారు.ఇతర ప్రాంతాల వ్యక్తులు కనబడితే వాళ్లను నియోజక వర్గం నుండి బయటకు పంపాలని, అంతర్ జిల్లా చెక్ పోస్టులను పటిష్టం చేయాలని సూచించారు. మద్యం అక్రమరవాణా, అమ్మకాలు, పంచడం వంటి కార్యక్రమాలు ఎక్కడా జరుగకుండా చూడాలని, ఎక్సైజ్ బృందాలు మిగతా టీముల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ గోప్యతను కాపాడేలా చర్యలు ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల నిర్ణీత పరిధిలో బందోబస్తు పకడ్బందీగా అమలు చేయాలని, సెక్టార్ ఆఫీసర్లు పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని అన్నారు. పోలింగ్ రోజు కంట్రోల్ రూముల ద్వారా నిరంతర కమ్యూనికేషన్ పట్ల చర్యలు తీసుకోవాలని, కలెక్టరేటులో పోలింగ్ ప్రక్రియను వెబ్కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని తెలిపారు. మీడియాలో అభ్యంతరకర వార్తలు, అపోహలు కలిగించే వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మెటీరియల్ పంపిణీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతుకే జెండగే ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఓటరు ఎడ్యుకేషన్, ఈవీఎం యంత్రాల మేనేజిమెంట్, పోలింగ్ మెటీరియల్ తరలింపు ఏర్పాట్లు, టీములు, చెకోపోస్టుల పనితీరు, కలెక్టరేటులో వెబ్కాస్టింగ్ నిర్వహణ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, పోలింగ్‌కేంద్రాలలో వసతులు, పోలింగ్ ముందురోజు వాహనాల ఏర్పాటు, వాటికి ఏర్పాటు చేసే జీపీఎస్ విధానం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో మెటీరియల్ పంపిణీ, హెల్ప్‌డెస్క్ ఏర్పాట్లపై వివరించారు.డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్‌చంద్ర ఎన్నికల నిర్వహణలో భద్రతా బలగాల ఏర్పాట్లను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు అందాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల. శ్రీనివాస్ అన్నారు. ఆలేరు మండలంలోని పటేల్‌గూడెం, గుండ్లగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడిసునీతను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుండ్లగూడం సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, పటేల్‌గూడెం, గుండ్లగూడెం గ్రామశాఖ అధ్యక్షులు,వెంటిక.మధు, గంపల.విజయ్,విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు మామిడాల.భానుచందర్, జహంగీర్, ఐలయ్య రాజు,నాయక్, నాగార్జున, వెంకటేష్, ఇసాక్, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని మొదటివార్డులో కూడా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కటకం. మల్లేష్, పార్టీ జనరల్ సెక్రెటరీ సరాబు. సంతోష్‌కుమార్,యూత్ అధ్యక్షుడు, వెలగలవంశీ, మహిళా అధ్యక్షురాలు మొరిగాడి .సుజాత,మాల సంఘం అధ్యక్షుడు మేకల ఉప్పలయ్య, నర్సింగ్‌రావు, మహమ్మద్, బోట్ల రంజిత్, కటకం శివ.సత్యనారాయణ,సిద్దారెడ్డి,రవికుమార్, నర్సింగరావు, ప్రశాంత్, షాహిద్, సందీప్, మోహన్, గోరిమియా, ముష్క మణిదీప్ పాల్గొన్నారు.

కుంభం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలపరిధిలోని టేకులసోమారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు చేగూరి మల్లేశం ఆధ్వర్యంలో కోలాట బృందాలతో ఆటాపాటలతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టేకుల సోమారం నిర్వహించిన భారీ ర్యాలీలో కుంభం శ్రీరామ్‌రెడ్డి ప్రచారంలో మాట్లాడుతూ కాంగ్రెస్ 6 సంక్షేమ పథకాల హామీల గురించి వివరిస్తూ భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేగురి భిక్షపతి,ఉపసర్పంచ్ అజమల్ బాబా, రేఖల శ్రీనివాస్, వనగంటి రమేష్, ఎలిమినేటి నారాయణరెడ్డి, పల్లపు శ్రీకాంత్, బండారి నరేష్, నాయకులు వంశి రాజ్,చేగురి మల్లేశం యూత్ సభ్యులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుల ఇంటింటి ప్రచారం

- **దోనూరి నర్సిరెడ్డిని గెలి పించాలని సీపీఐ(ఎం)ఇంటింటి ప్రచారం**

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెంలోని 1వ వార్డు, పట్టణంలోని 10 వార్డులో సీపీఐ(ఎం) నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేద ప్రజలు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం 40 ఏండ్లుగా పోరాటాలు నిర్వహిస్తున్న నర్సిరెడ్డిని గెలిపించాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నాయకులు గోశిక స్వామి, దండ అరుణ్‌కుమార్, ఉష్కాగుల శ్రీనివాస్‌గౌడ్, బత్తుల లక్ష్మయ్య, ఉష్కాగుల రమేశ్, గోశిక కరుణాకర్, చింతకింది పాండు, కలకుంట్ల శివ, తొర్పునూరి సైదులుగౌడ్, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, ముప్పిడి కృష్ణగౌడ్, సుర్కంటి నర్సిరెడ్డి, నెల్లికంటి నర్సింహ, జాజుల భిక్షపతి, గోపగోని మల్లేశం పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకే మా మద్దతు

- **జాజుల శ్రీనివాస్‌గౌడ్**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రస్తుతం జరుగుతున్న ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నట్టు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలేరులో జరుగుతున్న ఎన్నికలు రెండు పార్టీల మధ్య జరిగే ఎన్నికలు కావని అగ్రకుల ఆధిపత్యం బడుగుల ఆత్మగౌరవం మధ్యలో జరుగుతున్న ఎన్నికలన్నారు.ఆలేరులో జరుగుతున్నది ధర్మపోరాటమని, ధర్మానికి అధర్మానానికి జరుగుతున్న పోరు అన్నారు.ఆలేరులో 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ఓట్లే ఉన్నాయని కేవలం ఐదు శాతం ఉన్న సామాజిక వర్గం కు చెందిన ఆమె ఎమ్మెల్యేగా ఎన్నిక ఏలా అవుతుందనినారు.ఆలేరు ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు రాజకీయ కతీతంగా ఏకం కావలసిన అవసరం ఉందన్నారు.ఎన్నికల్లో బడుగుల సత్తా బడుగు ల ఐక్యమత్యం చూపించాల్సిన అవసరం ఉందన్నారు.ఆలేరు గడ్డ పోరాటాల నిలయమని ఆలేరులో సామాజిక చైతన్యం విప్లవ చైతన్యం నేపథ్యం ఉన్న ప్రాంతమన్నారు.అటు సాయుధ పోరాటంలో తెలంగాణ పోరాటంలో ఆలేరు బిడ్డల త్యాగం మరువలేనిదన్నారు. ఆలేరులో ఉన్న బుద్ధి జీవులకు నేను విజ్ఞప్తి చేస్తున్నది ఒక్కటే విషయమని 90 శాతం ఉన్న బడుగులను అసెంబ్లీలకు పంపిస్తారా 5 శాతం ఉన్న ఇతరులను అసెంబ్లీ పంపిస్తారా తెల్చుకోవాలన్నారు.బీసీ బిడ్డగా ఐలయ్యను అసెంబ్లీకి పంపాలన్నారు.ఆలేరులో గొంగిడి సునీత గెలిపిస్తే ఆమె కుటుంబం అభివృద్ధి అవుతుందనిఐలయ్య గెలిస్తే బహుజనులు అభివృద్ధి అవుతారన్నారు.ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఆలేరు మాత్రమే బీసీలకు కేటాయించిందని ఈయన ఒక్కడు కూడా అసెంబ్లీకి పంపించకపోతే మనకు భవిష్యత్ ఉండదన్నారు.ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు పేరపు రాములు ,మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్ ,కిసరి బాలరాజు, బందారాపుభిక్షపతి,గుండు నర్సింహ, బొజ్జ సాంబేష్ ,గుండ్లపల్లి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

హింసావాద రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించండి

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

తరువాయి...

.సీపీఐ(ఎం)కు ఓటేస్తే ప్రజా ఉద్యమాల ద్వారా రాజ్యాంగాన్ని, అధికారం, ప్రజల హక్కులు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.సీపీఐ(ఎం)పోటీ చేస్తున్న 19 సీట్లలో అభ్యర్థులను గెలిపించాలని కోరారు.తాము పోటీ చేయని స్థానాల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో ముస్లిం నిజాములు పరిపాలించాలని హిందువులు ముస్లిముల కొట్లాటనే తెలంగాణ పోరాటమని చెప్పడం హాస్యాస్పదమన్నారు .తెలంగాణలో దొరలు దేశ్ముక్కులు జాకీర్లు, జమీందారులు ప్రజలను పట్టిపీడించారని..వీరిని ఏమందామని ప్రశ్నించారు. అది హిందూ, ముస్లిముల కొట్లాట కాదని నిరంకుశ వ్యవస్థకు బానిస వ్యక్తి చేస్తున్న ప్రజలకు మధ్య జరిగిన రైతాంగ పోరాటమని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన గడ్డ భువనగిరి అని తెలిపారు. మొట్టమొదటిగా పార్లమెంట్‌ను ప్రారంభించింది ఇక్కడ గెలిచిన రావి నారాయణరెడ్డి అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే 10,000 ఎకరాలు పంచి పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు ఈ సాయుధ పోరాట చైతన్య వల్లే దేశంలో సీలింగ్ చట్టం ప్రజలకు భూ పంపిణీ జరిగిందన్నారు. ఇక్కడ ప్రజలు ఎంతో చైతన్యవంతులని అభివృద్ధి సుత్తి కొడవలి నక్షత్రానికి సీపీఐ(ఎం)కు ఓటేస్తే ఆ ఓటు వారికి వేసినట్టు కాదని.. ప్రజల కోసం ప్రజల మాట కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఓట్లు వేసుకున్నామని తెలిపారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని తెలిపారు. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు వ్యాపారం కోసమే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షల కోట్ల రూపాయలను బ్యాంకులకు బకాయి పడ్డా కార్పొరేట్ శక్తులకు రుణమాఫీ చేశారని, దీనిని సీపీఐ(ఎం) ఖండిస్తుందన్నారు.ఒక రైతు లేక ఒక పేదవాడు బ్యాంకులో నుండి రుణం తీసుకొని కట్టకపోతే ఇల్లుకు తాళాలు వేయడం,వారి ఆస్తులకు వేలంపాట వేయడం జరుగుతుందన్నారు. కానీ కార్పొరేట్ వ్యక్తులకు రూ.లక్షల కోట్లు రుణమాఫీ చేయడం మోడీకే చెల్లిందన్నారు. ప్రపంచంలో జీ20 దేశాలలో మన దేశంలోనే అత్యధిక నిరుద్యోగం ఉందన్నారు.ధరలు, నిరుద్యోగం, మహిళలపై దాడులు పెరిగాయని తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట నిలబెట్టుకోకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిందని ఆరోపించారు దేశానికి కావాల్సింది నేతలు కాదని నీతివంతులని నీతివంతమైన విధానాలని తెలిపారు.గ్యాస్ సిలిండర్ ధర 400 ఉంటే దాన్ని 1100 కు పెంచి 200 తగ్గించడం చూస్తుంటే ప్రజలను ఎలా మోసం చేస్తున్నాడో అర్థమవుతుందన్నారు. చిన్ననాటి జేబుదొంగ కథను వివరించారు. ప్రభుత్వందేశ రక్షణ కోసం ప్రజాస్వామ్య రక్షణ కోసం, హక్కుల కోసం పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారనానరు.ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేసి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి

ఎర్రజెండా పోరాటంతో ప్రజలకు ఉపయోగం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

ప్రజా సమస్యలపై తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి



ఉద్యమాల్లో పాల్గొని జైలు పాలైన సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలని చెరుకుపల్లి సీతారాములు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కుల ఆర్థిక సాంఘిక రాజకీయ అసమానతలు ఉన్నాయని తెలిపారు.ఆ అసమానతలు లేనిది ఓటు ఒక్కటేనని తెలిపారు. దేశ ప్రధానికైనా పాలకులు సృష్టించిన దరిద్రుడైన ఓటరు లిస్టులో పేరు ఉంటే ఓటు వేసే హక్కు ఉంటుందని తెలిపారు.ప్రలోభాలకు గురికా వద్దని విజ్ఞప్తి చేశారు.అమిత్ షాకు కాలే కడుపులో నిరుద్యోగత, రైతులు, వ్యవసాయ కూలీలు, మైనార్టీలు, మహిళల హక్కులు కనబడడం లేదన్నారు. ఉచితంగా కాశీ అయోధ్యలో దర్శనం ఇప్పిస్తానని చెప్పడం బాధాకరమన్నారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులని పేర్కొన్నారు. భువనగిరిలో పోటీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఇటీవల పార్టీ మార్చి వచ్చిన వ్యక్తి అన్నారు.అదేవిధంగా మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారాడని, నకిరేకల్‌లో వేముల వీరేశం కూడా పార్టీ మారి వచ్చిన వ్యక్తులేనని తెలిపారు. సీపీఐ(ఎం) చరిత్ర, త్యాగం, అభ్యర్థుల త్యాగం, ఇతర పార్టీల అభ్యర్థుల ఉద్యమాల చరిత్ర తెలుసుకొని ఓటు వేయాలని కోరారు.రావి నారాయణరెడ్డి, జైని మల్లయ్య గుప్తా లాంటి ఎందరో విప్లవయోధులకు పుట్టినిల్లు భువనగిరి అని పేర్కొన్నారు.వామపక్ష, లౌకిక, సామాజిక శక్తులు, అభ్యుదయవాదులు సీపీఐ(ఎం)ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య, బట్టిపల్లి అనురాధ, భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులు,జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,మంగ నర్సింహులు, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు గడ్డం వెంకటేశ్, వనం రాజు,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నేతల కందని ఓటరునాడి

తరువాయి..

రెండు రోజులే ప్రచారం...

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం పట్టణంలో రోడ్డు షో నిర్వహించారు.అదేవిధంగా వట్టెజానయ్యయాదవ్ గెలుపు కోసం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి సభలో పాల్గొన్న విషయం తెల్సిందే.ఈ క్రమంలోనే బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు గెలుపు కాంక్షిస్తూ గురువారం జిల్లాకేంద్రంలో పవన్‌కల్యాణ్ రోడ్‌షో నిర్వహించారు. దీంతో జిల్లాలో రాష్ట్ర నాయకుల ప్రచార హోరుతో రాజకీయ వేడి మరింతగా రాజుకుంటుంది.కాగా ఎక్కడ సభ జరిగినా కూడా ప్రజలు మాత్రం భారీగా హాజరవుతున్నారు. ప్రధానంగా ప్రచారానికి రెండురోజుల గడువు, ఎన్నికల పోలింగ్ తేదీకి నాలుగురోజుల గడువు మాత్రమే ఉండడంతో అభ్యర్థులు తమ ప్రచారంలో స్పీడ్ పెంచారు. గ్రామాలు, వాడలలో అభ్యర్థులు కలియతిరుగుతూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు ఉదయం 6 గంటలనుండి రాత్రి పది గంటల వరకు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ప్రజలను తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

ప్రజల పల్స్ తెలియక అభ్యర్థుల్లో ఉత్కంఠ...

గత ఎన్నికలో పోటీ చేసిన వారే ఈ ఎన్నికలో పోటీ చేస్తుండడంతో వీరి మధ్య రసవత్తర పోరు సాగుతుంది.కాగా కొత్తగా బీఎస్పీ కూడా బరిలో ఉన్నది.వీరు ఎంతగా జోరుగా ప్రచారం నిర్వహించినప్పటికీ అభ్యర్థులకు మాత్రం ఓటరునాడి అంతుచిక్కడం లేదు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్,బీఎస్పీ,బీజేపీల అభ్యర్థులు మాత్రం ప్రజల పల్స్‌రేట్‌ను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.కొన్ని రోజులుగా తమ మద్దతుదారుల ద్వారా నియోజకవర్గంలో సర్వేలు నిర్వహించి వారికి అనుకూలంగా ఎవరు ఉన్నారో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ ఎవరు కూడా నోరు విప్పడం లేదు. ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో చెప్పడంలేదు.ఎక్కువమంది ఓటర్లు మాత్రం సైలెంట్‌గా ఉంటున్నారు.తాము ఎవరికి ఓటు వేసేది చెప్పడంలేదు. కొన్నిచోట్ల పథకాలు బాగుంటున్నాయని చెప్తుండగా మరికొన్ని చోట్ల మాత్రం ఇంకొన్ని పథకాలు అమలు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ప్రజలు అభ్యర్థుల వద్ద వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహిళలు, యువత, రైతులు అధికమొత్తంలో ఓటర్లుగా ఉన్నారు. అన్ని పార్టీలు కూడా వీరినే టార్గెట్‌గా ఎంచుకున్నారు.వీరంతా ఏ వైపున మొగ్గు చూపితే ఆ పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశం ఉందనే చర్చ నెలకొంది.కాగా వీరిలో కూడా ఎవరు ఎటువైపు ఓటు వేస్తారో తెలియని సందిగ్ధత ఏర్పడింది. సామాజిక వర్గాల ఆధారంగా కూడా కొన్ని ఓట్లు చీలే అవకాశం ఉంది.తమ సామాజిక వర్గం అభ్యర్థి ఉన్నచోట కూడా ఓటర్లు అతని వైపు మొగ్గుచూపడం లేదు. ఓటరు బయట పడకపోవడం వల్ల అభ్యర్థులు తికమకపడుతూ తలలు పట్టుకుంటున్నారు. తమ దగ్గరివారి ద్వారా, గ్రామాలవారీగా వివరాలను సేకరిస్తున్నారు. అదేవిధంగా మరికొంత మంది అభ్యర్థులు పట్టణ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ ఇంట్లో వారి పేర్లు, సెల్ నెంబర్లను రాసుకుంటున్నారు. వీటన్నంటి ద్వారా ఓటర్లు ఎవరి వైపు మొగ్గుచూపుతున్నారో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

పోలింగ్‌కు నాలుగు రోజులే....

ఈ నెల 30 న జరుగనున్న పోలింగ్‌కు గడువు ఇంకా నాలుగురోజులే ఉండడంతో అభ్యర్థులు ప్రచారంలో ఉరుకులు పరుగులు తీస్తున్నారు. గడపగడపకు తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.ఇదిలావుండగా నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిసారి అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తున్న పట్టణ ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారో తెలియని ఉత్కంఠ నెలకొంది.దీంతో పోటీ చేస్తున్న అభ్యర్థుల పల్స్‌రేటు మాత్రం పెరిగిపోతుంది. ప్రస్తుతం ఓటరు ఏ అభ్యర్థి వైపు మొగ్గు చూపుతున్నారో ఈనెల 30 వ తేదీన జరిగే పోలింగ్‌తో కొంత మేరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.కాగా డిసెంబర్ 3 వ తేదీన నిర్వహించే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేల నున్నది.

బీర్ల ఐలయ్య గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి సీపీఐబలపరిచిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపునకు ఇరు పార్టీల కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు.ఆదివారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీర్ల ఐలయ్యకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పలముత్యాలు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, జక్క దయాకర్ రెడ్డి, మారుపాక వెంకటేష్,ఎల్లంకి మహేష్, నరిగె యాదయ్య, కాల్వల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడే నాయకున్ని గెలిపించండి

- సీపీఐ(ఎం)మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

చట్టసభల్లో ప్రజల కోసం పోరాడే నాయకున్ని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని మిర్యాలగూడ సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని నడిగడ్డ, నల్లమిట్ట తండా, సారగూడెం, బంగారు కొండ తండా, కాలువకట్ట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. మిర్యాలగూడ నియోజవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తరపున పారిశ్రామికవేత్తలు పోటీలో ఉన్నారు వారిని గెలిపిస్తే కాంట్రాక్టర్ల కోసం పనిచేస్తారని తాను గెలిస్తే అట్టడుగు వర్గాల వారి కోసం పనిచేస్తానని హామీయిచ్చారు. అడవిదేవులపల్లి మండల ఏర్పాటుకు ప్రజలతో కలిసి పోరాడి సాధించామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఏనాడు పేదల కోసం పోరాడ లేదన్నారు. గత ఎన్నికల్లో కేసరిచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదు అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ కార్యదర్శి శ్రీరాములు నాయక్, మండల కార్యదర్శి జఠంగ సైదులు, కుర్ర సైదా నాయక్, సీనేని రాంబాబు, రామాంజి, శివ నాయక్, కోటిరెడ్డి,



వినోద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు...కాంగ్రెస్ అంటే స్కామ్‌లు

- కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే
- దామోదర్‌రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు
- మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ అంటే స్కీంలు...కాంగ్రెస్ అంటే స్కాంలు అని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. చివ్వెంల మండలకేంద్రంతో పాటు బడితండా, మున్యా నాయక్ తండా, పాండ్యనాయక్‌తండాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.తమ గ్రామానికి, తండాలకు వచ్చిన అభివృద్ధి ప్రదాతను పూలవర్షంలో ముంచెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే అన్నారు.దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు తప్పా.. గ్రామాలు, పట్టణంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు..ఆఖరిసారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే భవిష్యత్ నాశనమేనన్నారు.జగదీశ్‌రెడ్డి ఏమీ చెయలేదంటున్న దామోదర్‌రెడ్డి వారి పాలనలో మా బీఆర్ఎస్ పాలనలో సూర్యాపేట జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అంటూ ప్రశ్నించారు.అరగంటసేపు మాట్లాడలేని ,నిలబడలేని నాయకులతో అయ్యేదేమీ లేదన్నారు.మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలని విజ్ఞప్తి చేశారు.పదవులు,సొంతలాభం చూసుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేరని అన్నారు.సూర్యాపేటలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని



పదేండ్లకాలంలోనే మీ కండ్లముందు సాక్షాత్కారించానని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రవినాయక్‌తో పాటు బీజేపీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు.వారికి మంత్రి కండువాలు కప్పి సాధారణంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, బీఆర్ఎస్ యూత్ మండలా ధ్యక్షులు పుట్ట గురువేందర్, మాజీ ఎంపీపీ రౌతునర్సింహారావు, ఎల్ఎన్‌రావు,కౌన్సిలర్ భాషా, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఏర్పుల కళ్యాణి నగేష్, ఎంపీటీసీ మిర్యాల పార్వతమ్మ గోవిందరెడ్డి, సుశీలసాగర్, సర్పంచులు భద్రునాయక్, భిక్షంనాయక్, బికారి, మండల నాయకులు అమరగాని అబ్బులుగౌడ్, మండవమధు, అమరగాని ఆంజనేయులు, ఈదయ్య పాల్గొన్నారు.

ఆరు రోజుల్లో వస్తున్నాం..ఆరుగ్యారెంటీలు తెస్తున్నాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆరు రోజుల్లో వస్తున్నాం..ఆరుగ్యారెంటీలు తెస్తున్నామని కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం పోచంపల్లి పట్టణంలో గల్లీగల్లీ తిరుగుతూ తనను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పేదల సంక్షేమం, అన్ని వర్గాల బాధ్యత తీసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, మీకు సేవకుడిగా పనిచేసే ఒక్క అవకాశం కాంగ్రెస్‌కు ఇవ్వాలన్నారు. కేసీఆర్ ఇంకా ఎన్ని రోజులు మాయ మాటలు చెబుతారని, మార్పు కావల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తెలిపారు.అధికారం లేనప్పుడే ఎంతో సేవ చేశానని, ఒక్క అవకాశమిస్తే భువనగిరి ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామల ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా విభాగం, వివిధ అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.



భువనగిరిలో..



భూదాన్‌పోచంపల్లిలో..

గెలిపించండి..అభివృద్ధి చేస్తా

భూదాన్‌పోచంపల్లి:పదవులు ముఖ్యం కాదు.. ప్రజా సంక్షేమమే లక్ష్యం.తెలంగాణ రాష్ట్రం వస్తే నిధులు నియామకాలు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన తెలంగాణలో ఏ ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు లభించలేవు.తనను గెలిపిస్తే అభివృద్ధి చేసిచూపిస్తానని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పురపాలకకేంద్రంలో రోడ్ షో నిర్వహించి బోనగిరి చౌరస్తాలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం పలువురు అని ల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తడక వెంకటేశం, భారత లవకుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డ వెంకటేశం, కౌన్సిలర్లు బోగ భానుమతి,విష్ణు, మోటి రజిత,రాజు, గుణగంటి వెంకటేశం, భారత వాసుదేవ్ పాల్గొన్నారు.

ఒక్కసారి ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజపేట

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా.. ఒక్కఅవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య కోరారు.ఆదివారం రాజపేట మండలంలోని బొందుగుల,



సోమవారం, లక్ష్మక్కపల్లి, దూది వెంకటాపురం, పారుపల్లి, బూరుగుపల్లి, కుర్రారం, జాల,సింగారం గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉంచుతానని తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీత దోచుకుని దాచుకోవడానికి సరిపోయారన్నారు. వేల ఎకరాలు కూడ బెట్టి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ప్రతి పనిలో కాంట్రాక్టు దగ్గర కమీషన్ తీసుకొని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని, దళితుడిది ముఖ్యమంత్రి చేస్తారని చెప్పి దళితులను మోసం చేశారన్నారు.మళ్ళీ దళితులకు దళిత బంధు అని చెప్పి కపట నాటకమాడుతున్నారన్నారు.దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేశారని పదో తరగతి నుండి గ్రూప్-1 కొరకు అన్ని పేపర్లు లీకేజీ చేసి, నిరుద్యోగులను దోచుకున్నారని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు లక్షల కోట్లు దోచుకుని కేసీఆర్ కుటుంబం బాగుపడ్డది కేసీఆర్ కుటుంబానికి నాలుగు ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, ప్రతి మహిళకు 2,500 నగదు ఇస్తామన్నారు.సీనియర్ నాయకులు మోతుపల్లి నరసింహులు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రానికి పట్టిన చీడపురుగుని, చీడపురుగును నాశనం చేయాలని కోరారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి లూటీ చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్‌గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్యగౌడ్, పాండవుల రాములు, ముకుందరెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ నాగిర్తి రాజిరెడ్డి, కాలే సుమలత, ఎర్రోళ్ల బాబు స్వరూప,గౌటేలక్ష్మణ్,రాపోలు లక్ష్మారెడ్డి, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, రాంజీ నాయక్, గాడి పల్లి శ్రవణ్‌కుమార్, భూపతి యాదగిరి, జూకంటి వీరయ్య, బూర్గు రమేష్, యువజన విభాగం అధ్యక్షులు ఇంజనీ నరేష్, గౌరభక్కయ్య, సీతాల వీరయ్య, కాలేనర్సింహులు ,బాలరాజు, బాల మల్లేశం, కొండల్‌రెడ్డి జూకంటిరాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తపస్సు చేసినా.. గెలుపు నాదే..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కేసీఆర్ తపస్సు చేసినా నకిరేకల్‌లో గెలుపు తనదేనని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని జువ్విగూడెం, తొండల్‌వాయి, చిప్పలపల్లి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల మహిళలు హారతిపట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్విగూడెం గ్రామ అభివృద్ధి కోసమే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామపంచాయతీ ఏర్పాటు జరిగిందన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, కనీసం ఒక్క నూతన రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉ శయ్య, ఎంపీటీసీ చింత దేవమ్మ, సర్పంచులు బింగి కొండయ్య, మాదాసు చంద్రశేఖర్, మాజీ సర్పంచులు సిద్ధ గొని స్వామి గౌడ్, కుషల్ రెడ్డి, కుక్కల కృష్ణయ్యనాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, బింగి మహేష్, ఎండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం

గత ప్రభుత్వాలలో అభివృద్ధికి నోచుకోని ఆలేరు నియోజకవర్గం.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతర్వాత నియోజకవర్గంలోని అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రజలను కోరారు.ఆదివారం మండలంలోని రహీఖాన్ పేట, ఖప్రాయపల్లి, మోదుగుబాయిగూడెం, టీరేపాక, ఉప్పలపాడు, పారుపల్లి, పల్లెపహాడ్, ఇప్పళ్ళ, పోతిరెడ్డిపల్లి, కొరటికల్, రేగులకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయిన వెంటనే రాష్ట్రంలోని ప్రజలకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబీమా, పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ వాటికి తోడుగా కొత్తగా400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు కేసిఆర్ బీమా, ప్రతి ఇంటికి దీమా పథకం ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, రేషన్‌కార్డు సన్నబియ్యం, ఆసరా పింఛన్లు అంచలంచెలుగా రూ.5వేలు, వికలాంగ పింఛను రూ.6వేలు, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.15 లక్షల పెంపుకు, రైతుబంధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి విడతల వారీగా రూ.16వేలు అందజేస్తామన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను, మండలానికి గోదావరి జలాలను,



మండలాన్ని అభివృద్ధిలో ముందుండేలా చేస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బీసుచందర్‌గౌడ్ మాజీ ఎంపీపీ కంబోజు భాగ్యశ్రీ భాను ప్రకాష్ మండల నాయకులు పి.పూర్ణచందర్‌రాజు, యాస ఇంద్రారెడ్డి, కోరే భిక్షపతి, కాలే మల్లేష్, సోలిపురం అరుణ సర్పంచులు లగ్గాని రమేష్ గౌడ్, దుంప వెంకటమ్మ, బబ్బురి మాధవి రమేష్, ఏనుతల ప్రమీల,ఆకుల సరిత ముత్యం, ఘనగాని మాధవి మల్లేశం, కోల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుంది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేస్తుందని, ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల. ఐలయ్యను గెలిపించాలని కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆదివారం ఆ పార్టీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరిస్తూ, అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు.పటేల్‌గూడెంలో గెలుపు కోరుతూ యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుంగకుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు,



విజేందర్‌రెడ్డి, చాడ.రాజు, మామిడాల. అశోక్, డాక్టర్. రమేష్, కాయితి. సంతోష్ రెడ్డి, నర్ర. రమేష్, గందమల్ల.రవి,నవీన్, సొంటెం.మహేష్, వెను, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఆలేరు పట్టణంలో 4వ,7వ వార్డుల్లో బూత్ నెంబర్ 180,181,182లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ అమలు చేయబోయే ఆరు పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్, గుత్తా.శమంతరెడ్డి,తాళ్లపల్లి. మహేష్, ముదిగొండ. శ్రీకాంత్, లోకేష్,బీదర్కోట. రమేష్, బరిగె శ్రీనివాస్, చాగంటి లావణ్య, భాస్కర్, చింటూ పాల్గొన్నారు.

వేముల వీరేశం గెలుపు తథ్యం

- ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు తథ్యమని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని భోగారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెపురి ఐలయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ



ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అమలవుతాయన్నారు.మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి బత్తుల కృష్ణ, మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, రాపోలు శివరంజని బలరాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగు హరిప్రసాద్, గోగు కిష్టయ్య, బొడ్డుపల్లి లింగయ్య, జెల్లా దత్తాద్రి, వనం నర్సింహా, వనం కిష్టయ్య, కూనూరు రామచంద్రం, మేడి నర్సింహా, చిరగోని నవీన్, మల్లేష్, గోశిక వెంకటేష్, రాపోలు శ్రీకాంత్, బైకాని మహేష్, మేడి అంజి, ఎండి మోహిన్, జెల్లా శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికల సజావుగా జరిగేందుకు పటిష్టమైన చర్యలు

అదనపు కలెక్టర్ ఎన్నికల అధికారి వీరారెడ్డి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గవ్యాప్తంగా ఎన్నికల సజావుగా జరిగేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్, ఎన్నికల అధికారి జి.వీరారెడ్డి తెలిపారు.ఆదివారం ఎన్నికల అధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడారు.పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ యంత్రాలు 386 ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల నిర్వహణకు



ప్రతి పోలింగ్ కేంద్రానికి ఐడెంటిఫికేషన్ అధికారులతో పాటు,ఇతర అధికారులు, సిబ్బంది మొత్తం కలిసి 1650 మంది ఉన్నారని చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సిబ్బంది మరో 500 ఉంటారన్నారు. సజావుగా జరిగేందుకు 160 కేంద్రాలలో వేప్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.అల్లర్లు జరిగే ప్రాంతాలను గుర్తించామని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసుల సహకారంతో తగు భద్రత చర్యలు తీసుకుంటామన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆదివారం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించుకొని 1949 నవంబరు 26 న రాజ్యాంగ పరిషత్ ఆమోదించడం వలన ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్న వేళ కలెక్టరేటు



కార్యాలయంలో ఆయన జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్, డిసిపి రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో భారత సంవిధాన ప్రతిజ్ఞ చేయించారు.

కాంగ్రెస్ ఇంటింటిప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆలేరు నియోజకవర్గంలో బొమ్మలరామారం మండలం హాజిపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ శాఖ తుమ్మల నర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.కాంగ్రెస్ అభ్యర్థి బీర్లఐలయ్యను గెలిపించాలని కోరుతూ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామని.ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత వెంకటేష్‌గౌడ్,ఉపసర్పంచ్ బాలరాజు,ప్యాక్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,నర్సింహారెడ్డి, గోంద్రు శ్రీను,మీనయ్య పరమేష్, మహేష్, శ్రీను,బాబు ఖాన్, నరేష్,మల్లేష్, మోహన్‌రెడ్డి, ప్రశాంత్,కళ్యాణ్, వంశీ, మధు,గిరిబాబు పాసల్గొన్నారు.

జమా మసీద్ కమిటీ ఎన్నిక నిర్వహించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జమా మజీద్ కమిటీకి ఎన్నిక నిర్వహించాలని జమామజీద్ సభ్యులు మహమ్మద్ అక్బర్, మహమ్మద్ అబ్దుల్‌గని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాలుగు వారాల కింద ఎన్నిక గురించి మతపెద్దల సమక్షంలో సంతకాల సేకరణ చేస్తూ నిర్ణయించామని పేర్కొన్నారు.అదే విషయాన్ని పత్రికకు తెలియజేయడం జరిగిందని, వార్తను ప్రచురించిన నవతెలంగాణ విలేకరి యేలుగుల. కుమారస్వామిని, సదర్ కమిటీ అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న మొహమ్మద్. అజ్మత్ పాషా బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు.ఇదే విషయమై విచారణ జరిపి సంబంధిత బాధ్యులపై చర్యలు కోరుతూ ఎస్సై జి. వెంకటశ్రీనుకు ఆదివారం ఫిర్యాదు చేశామన్నారు.160 మంది సభ్యులు సంతకాలు చేస్తూ నూతన కమిటీ ఎన్నిక కోసం తీర్మానించారని రాసిన వార్త అవాస్తవం కాదన్నారు.సంబంధిత కమిటీ తీర్మానం కాపీ తమ వద్ద ఉందన్నారు. . పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ కేసుల పేరుతో బెదిరించడం తగదన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును హక్కుగా వినియోగించుకోవాలని చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. దేవేందర్ అన్నారు. చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్‌పేట, దండు మల్కాపురం,కైతాపురం, అల్లాపురం, పీపల్‌పహాడ్, ఎనగండితండా, దేవలమ్మ నాగారం,కొయ్యలగూడెం,ధర్మోజిగూడెం గ్రామాలలో ప్రతి పౌరుడు ఎన్ని పనులు ఉన్నా భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును స్వచ్ఛందంగా కదలి ఓటు వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు.చౌటుప్పల్ మండలంలో సమస్యాత్మక పోలింగ్ బూతులు సాధారణ పోలింగ్ కేంద్రాలను ఇప్పటికీ మూడుసార్లు రౌండ్ వేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్,బీజేపీల కుయుక్తులను తిప్పి కొడతాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై, అక్కసుతో కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని, వాటిని తిప్పి కొడతామని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి. మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ మోర్తాల.సునీత రమణారెడ్డి, బీఆర్ఎస్, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల. సంపతు ఆధ్వర్యంలో ఆలేరు మున్సిపల్ 9వ వార్డుకు చెందిన యువకులు, గొంగిడి. మహేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ పార్టీలో చేరిన వారిలో సంతోషం, రాహుల్, ప్రశాంత్, రాజేష్, సందీప్, సాయికిరణ్,సంజయ్, దుర్గాప్రసాద్, నటరాజ్, రవి, శివ, సాహిళ, శ్రీకాంత్, సాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట .మల్లేష్‌గౌడ్,ఆలేరు పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లాకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్



విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య బర్రె జహంగీర్ ఇటుకల దేవేందర్ మాదిగ బండారు రవివర్ధన్ దుబ్బ రామకృష్ణ మాదిగ కర్తల శ్రీనివాస్ ఈరపాక నర్సింహ పడిగల ప్రదీప్ కోళ్ల జహంగీర్ కోడారి వెంకటేష్ డాకురి సురేష్ అందే నరేష్ ఎడమ ప్రవీణ్ కుశంగాల కుమార్ పొట్ట నవీన్ గుండె నవీన్ పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు ఘనస్వాగతం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో, ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి.సునీత గెలుపు కోరుతూ శనివారం రాత్రి రోడ్‌షో సభకు వెళ్తున్న రాష్ట్ర, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు.హరీష్‌రావుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడిమహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఆలేరు పట్టణంలో కనకదుర్గ ఆలయం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో నాయకులు మొరిగాడి.వెంకటేష్,కర్రఅశోక్,పత్తివెంకటేష్,దయ్యాలసంపత్ అంజన్, నాగరాజు తదితరులు ఉన్నారు.

మహేందర్‌రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలో పలు వార్డులలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి.మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడిసునీతను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన్ను బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం.కృష్ణ, కౌన్సిలర్ జూకంటి. శ్రీకాంత్,కందుల.శ్రీకాంత్,బీఆర్ఎస్ నాయకులు జూకంటి.ఉప్పలయ్య, కోనపురం.నాగరాజు పాల్గొన్నారు.



పైళ్ల శేఖర్ రెడ్డి గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి నియోజకవర్గం లో ప్రతి పల్లెను ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చూసి బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మున్సిపల్ వైస్‌చైర్మెన్, కౌన్సిలర్లు కోరారు.ఆదివారం మండలపరిధిలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుడికాలు అఖిల బలరాం 11వ వార్డులో విస్తృతంగా పర్యటించారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలను ఓడించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ సమావేశం ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు వల్దాస్ నర్సింహ, ముదిగొండ బసవయ్య, బాగుల వసంత, శ్యామ్, మమత, కృష్ణవేణి, వాణి, అండాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ లెంకలపల్లి సరంపేట ఎన్నికల ఇంచార్జ్ అనంత రాజు గౌడ్ ఆద్వర్యంలో ఆదివారం దాదాపు 30 మంది యువకులు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య, గ్రామ శాఖ రేణుకుంట్ల నరేందర్ పాల్గొన్నారు.

మునుగోడు గడ్డ కమ్యూనిస్టుల అడ్డ

నవతెలంగాణ-చండూరు

మునుగోడు గడ్డ అంటేనే కమ్యూనిస్టుల అడ్డగా మళ్లీ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడు అన్నారు. ఆదివారం మండలంలోని నేర్మట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన మునుగోడును ఎర్రగొండగా చెప్పుకునే విధంగా మహనీయులు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, స్వామి, లింగమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

రాజ్యాంగం ప్రకారం ప్రజలకు సేవలు అందించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



భారత రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సేవలు అందించాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్‌లు అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, కూర శ్రీకాంత్, అందుగుల అంబేద్కర్, అంబికా శ్రీను, పర్వతాలు, హరి, సేవా నాయక్, మణికంఠ, లోకేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

బహుజన నాయకుడు రంగన్నను గెలిపించాలి

నవతెలంగాణ-వేములపల్లి



బహుజన నాయకుడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగన్నను గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మొలక పట్నం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాటాడారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే జూలకంటి రంగాన్నను గెలిపించాలన్నారు. రంగన్న గెలుపు కోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన ,వడ్డగాని సైదులు, ఎల్లయ్య, రేణుక, రాధిక తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

స్వీప్ నోడల్ అధికారి, సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్విఫ్ నోడల్ అధికారి, నల్గొండ సీఈవో ప్రేమ్ కరుణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు కాలనీలో ఓటు హక్కు వినియోగం, ఓటు వల్ల ప్రజలకు కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఓటింగ్ తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా చైతన్యవంతులై ఎలాంటి ప్రలోభాలకు ఆశపడి తమ ఓటును దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం స్వీప్ దేవరకొండ నియోజకవర్గం నోడల్అధికారి బెనర్జీ,తహశిల్దార్ రాములు, ఎంపీడీవో రాములు నాయక్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు అన్న సమారాధన కార్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిఆర్ఆర్ ఫౌండేషన్ చెర్మెన్ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్రమైన కార్తీకమాసంలో స్వాములు మాల ధరించి నిష్ట, నియమాలతో స్వామి వారి పూజలు నిర్వహించి దైవచింతనతో పాటు ఆరోగ్య రిత్యా కూడా మంచి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి గురు స్వాములు చిన్ని, వాసు, రమణ, కృష్ణ, స్వాములు చిట్టి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు హరికృష్ణ, కార్యదర్శి నాగార్జున, ప్రచారకమిటి అధ్యక్షుడు టి.కె ప్రకాష్, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దుకూరి రామ్మోహన్ (రాంబాబు)ఆధ్వర్యంలో నందికొండ మునిసిపాలిటీ పైలన్ కాలనీ 11వ వార్డుకు చెందిన సుమారు 20 కుటుంబాలు, యువకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ఖాసిం, నందికొండ మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు లాల్ తదితరులు పాల్గొన్నారు.

రంగులు మారుతున్న రాజకీయం

- డబ్బు, హామీలు, ఫిరాయింపులు
- వీటినే నమ్ముకున్న అభ్యర్థులు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ అభ్యర్థులపోటీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఎన్నికల పోలింగ్ తేదీ మరో మూడు రోజులు గడువు ఉండడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపి అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దీంతో రాత్రికి రాత్రి రాయబారం నడుపుతున్న నాయకులు కుల పెద్దలతో చర్చలు జరుపుతూ డబ్బు, హామీలు, ఫిరాయింపులు వీటినే నమ్ముకున్న నాయకులు. ఎన్నికల అప్పుడే కదా మా దగ్గరికి వచ్చేది. మీ జెండా పట్టేది. అందుకే డబ్బు అంటున్న ఓటర్లు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లోను కావద్దని, ఓటు వేసే ముందు ఐదేళ్ల భవిష్యత్తును ఆలోచించి ప్రజల కోసం పనిచేసే వారికి ఓటు వేయాలని పలువురు మేధావులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం ఓటరుపై డబ్బు, మద్యం ,అంగ బలం, హామీలు, ఫిరాయింపులు ప్రలోభాల ప్రభావం ఉంటూనే ఉంది.డబ్బుకు దాసోహం అన్నట్టుగా నోట్లు పంచితేనే ఓట్లు పడే పరిస్థితి. డబ్బు ఇచ్చిన వారికే ఓటు వేస్తామని బహిరంగంగా మాట్లాడుతున్నారు. మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో డబ్బు అంతే అవసరంగా మారింది. దీంతో చోట మోట నాయకులు, కార్యకర్తలు ప్రచారానికి వెంట తిరగడానికి, సభలకు ,సమావేశాలకు జన సమీకరణ చేయాలంటే డబ్బు, మద్యం ఇవ్వాల్సిందే. వాహనాలు, ప్రచార అరబాటలకు కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. డబ్బులేని నాయకుడు పార్టీకి ఎంత విధేయుడైన, ప్రజల కోసం పనిచేసేవాడైనా, పార్టీలో అతడికి టికెట్ దక్కాలంటే డబ్బు ఉండాలనేది బహిరంగ రహస్యమే. ఓటర్లకు డబ్బు పంచడం కూడా సర్వసాధారణమైంది. గెలిస్తే హెూదాతో పాటు ఖర్చు చేసిన దానికి రెండు మూడింతలు కూడబెట్టుకోవచ్చన్న ఆశతో అభ్యర్థులలో పలువురు డబ్బు దారాళంగా ఖర్చు చేస్తున్నారు. ఎన్నికలలో గెలుపునకు పెట్టుబడి డబ్బు అవుతుంది.

మద్యం ప్రభావం..

పొద్దస్తమానం ప్రచారంలో తిరిగిన నాయకులు, కార్యకర్తలు సాయంత్రం మద్యంతో సేద తీరుతున్నారు. మంచినీటి కన్నా సులభంగా ఓటరు నీటిలో మద్యం పోసి ఆ మత్తులో ఓట్లు వేయించుకునే పవర్ఫుల్ భూతం మద్యం. గతంలో ఎన్నికలలో బెల్లం సారా తో ప్రారంభమై ఇప్పుడు విస్కీ, బ్రాందీ ,బీరు విస్తరించింది. గ్రామాలలో, పట్టణాలలో స్త్రీలు ,పురుషులని తేడా లేకుండా డబ్బుతో పాటు ఒక క్వాటర్ లేదా ఒక బీరు ఇవ్వాల్సిందే. వి టిలో ఏది ఇవ్వకున్నా జెండాను పక్కనపెట్టి మరో పార్టీ జెండాను ఎత్తుకుంటారు.

హామీలు..

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక రకాల హామీలు ఇస్తూ ఓట్లను రాబట్టుకునే ప్రయత్నం చేస్తుంటారు. మతాల, కులాల వారీగా హామీలు ఇస్తూ రాజకీయ పార్టీలు ఓట్లను ఆకర్షిస్తుంటారు .తాము గెలిస్తే మీ మతం వారికి, కులాల వారికి దేవాలయాలు ,రోడ్లు ఇతర సౌకర్యం కల్పిస్తామని ప్రగల్భాల్ పలుకు తూ ప్రలోభ పెడతారు .గ్రామ గ్రామాన తిరిగి ఇది చేస్తాం అది చేస్తామని హామీలిస్తుంటారు .ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలు విడుదల చేయడం సహజం .ఓడినవారు వాటి ఊసేత్తకపోగా గెలిచినవారు సైతం పట్టించుకోరు. ఐదేళ్లకు మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు మళ్ళీ కొత్త హామీలతో ముందుకు వస్తారు.

ఫిరాయింపులు..

గాలి ఎప్పుడు ఎటు వేస్తుందో తెలియనట్టుగానే రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటా రో తెలియని పరిస్థితి. ఫిరాయింపులు కప్పల తక్కెడ లాంటిది .టికెట్ రాకపోయినా, తను ఉన్న పార్టీ అధికారంలోకి రాదని తెలిసినా పార్టీ ఫిరాయి చేయమంటుంది. ఎదుటి పార్టీ నాయకుల ప్రలోభాలకు, డబ్బులకు, హామీలకు తలగ్గి గల్లీ నుండి రాష్ట్ర స్థాయి లీడర్ వరకు పార్టీలు మారుతున్నారు. దీంతో అధికార, ప్రతిపక్ష నాయకులకు ముచ్చమటలు పట్టించేది ఫిరాయింపులు మాత్రమే.

బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల ఆస్తుల వెల్లడి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం (ఎస్‌టి) ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల ఆస్తుల వివరాలను ఎన్నికల అఫీడవిట్‌లో తనతోపాటు తమ కుటుంబ సభ్యుల ఆస్తుల, అప్పుల వివరాలను వెల్లడించారు. రమావత్ రవీంద్ర కుమార్ (బీఆర్ఎస్) స్థిరాస్తులు: రూ.1.49 కోట్లుగా, చరాస్తులు 28,21,575 వాహనాలు 2, వాటి విలువ రూ.41 లక్షలు, బంగారం11 గ్రాములు, విలువ రూ. 67 వేలు, అప్పులు: రూ.2,12,730, భార్య శ్యామల ఆస్తులు.. స్థిరాస్తులు రూ.5,41,858 చరాస్తులు 9,69,966 వాహనాలు ఒక కారు, దాని విలువ రూ.48,81,418. బంగారం100 గ్రాములు, విలువ రూ.6,30 లక్షలు, అప్పులు రూ.5,77,80,340. నేనావత్ బాలునాయక్ (కాంగ్రెస్) ఎవరికీ పైసా బాకీ లేరు. వ్యక్తిగతంగా ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి అప్పులు లేవు. చరాస్తులు:65,93,538 బంగారం: 50 గ్రాములు, విలువ: రూ.3,30 లక్షలు, భార్య జ్యోతి ఆస్తులు చరాస్తులు రూ.62,081 బంగారం 210 గ్రాములు, విలువ: రూ. 13 లక్షలు, కుమారుడు అభిలాష్ ఆస్తులు నగదు: రూ.7,14,800 తల్లి గామిని ఆస్తులు: ఇంటి విలువ రూ.3.20 లక్షలుగా వెల్లడించారు.

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కె ఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ భరత రావులు అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై లక్ష్మీ నరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య పాల్గొన్నారు.

మాదిగ జేఏసీ మద్దతు గాదరి కిషోర్ కుమార్ కే

నవతెలంగాణ-నాగారం

నవంబర్ 26 తుంగతుర్తి నియోజకవర్గం మాదిగ జేఏసీ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌కే అని తుంగతుర్తి నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు పేరాల ప్రవీణ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆడపిల్లలకు కళ్యాణ్ లక్ష్మి గాని, రైతు బీమా, రైతు బంధు, ఆసరా పింఛను, వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ వెంకటేష్ విద్యాసాగర్ సతీష్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతరావు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీనియర్ పెన్షనర్ సామాజిక సేవ కార్యక్రమాలు చురుకుగా పాల్గొన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వంగవీటి హనుమంతరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండే ఆదివారం మరణించారు. ఆయన మృతి పట్ల అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు మరియు పెన్షనర్ల సంఘం సంతాపం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మఠంపల్లి గరిడేపల్లి నేరేడుచర్ల మండలాల పెన్షనర్ల సంఘం నాయకులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

కాంగ్రెస్ కౌన్సిలర్‌తో బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి

నవతెలంగాణ-కోదాడరూరల్



మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ మదార్‌ను బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలిక్ ఆదివారం ఆయన నివాసంలో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో ప్రచారం నిర్వహిస్తున్న మదార్‌ను బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి మాలిక్ ప్రచారంలో భాగంగా దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హుజూర్నగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి షాక్, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సీనియర్ నాయకుడు జిన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరారు.

గాదరిని మళ్లీ గెలిపించుకుందాం



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్‌కుమార్‌ను మళ్లీ గెలిపించుకుందామని బీఆర్ఎస్ జిల్లా నాయకులు వల్లపు నరేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతు సోదరులారా 2014కు ముందు మన పరిస్థితులు ఎలా ఉన్నాయి.. నియోజకవర్గంలో ఎకరాలకు ఎకరాలు పొలాలు, వ్యవసాయ భూములు ఉన్నాగాని ఎకరం భూమి సాగుచేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. నీరు లేక ఒక్కొక్కరు మూడు నాలుగు బోర్లు వేసి పడక,ఓదిక్కు కరెంటు లేక అప్పుల పాలై పట్టణాలకు వలస వెళ్లి జీతాలు ఉండి బ్రతుకులు వెళ్లదీసిన పరిస్థితులు, ఏ ఊర్లో చూసినా కరువు కాటకాలు, విడిచిపెట్టిన ఇండ్లు కనబడేవన్నారు. 2014తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గోదావరి జలాలు నియోజవర్గానికి తీసుకొచ్చాక 24 గంటల కరెంటు ఇచ్చాక ఉన్న భూములన్నీ సస్య శ్యామలం చేసి పచ్చని పైరులతో ఊర్లు విరజిల్లుతున్నాయన్నారు. ప్రజలారా ఆలోచించండి కిశోరన్న చేసిన అభివృద్ధి కారణంగానే ఈరోజు రైతే రాజుగా బతుకుతున్నారన్నారు.ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాల కాలంలో తుంగతుర్తి నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయలేనంత అభివృద్ధిని సమృద్ధిగా చేసి చూపారన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి వలస పోయే నాయకులంతా సొంత లాభాల కోసమేనన్నారు.పుకార్లు నమ్మకండి 60 ఏళ్ల పాలనలో వారు చేసిందేమీ లేదన్నారు.ప్రజలంతా మరొకసారి ఆలోచించి కారు గుర్తుకే ఓటు వేసి గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యే గెలిపించుకుని సంక్షేమపాలనను కొనసాగించుకుందామని కోరారు.

పర్యావరణం కోసం ఇంటికో ఓటు ఇవ్వండి

నవతెలంగాణ-చిలుకూరు

పర్యావరణం కోసం ఇంటికో ఓటు ఇవ్వాలని పర్యావరణ పరిరక్షణ సమితి కోదాడ అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి కొల్లు లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండలంలో చిలుకూరు బేతవోలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు కేటాయించిన కుండ గుర్తును సైకిల్ పై కుండలో మొక్కను పెట్టుకొని క్లాత్ బ్యానర్‌తో జెండాలతో ప్రచారం చేస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా నైనా ప్రజలు ఇంటికి ఒక ఓటు వేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తాను మాత్రం రాబోవు తరాలకు పర్యావరణ పరిరక్షణ ఆదర్శంగా ఇవ్వాలని ఈ పోటీలో నిలబడ్డానన్నారు పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అనంతరం ఆటో యూనియన్ కార్మికులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు ఈ కార్యక్రమంలో చింగుల తిరపయ్య ముక్క ఎల్లయ్య మాదాసు కొండలు రాఘవరపు నాగరాజు ఆటో యూనియన్ సభ్యులు.

బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీస్ మద్దతు

- టీఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు తప్పట్ల శ్రీరాములు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీఎమ్మార్పీస్ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డికేనని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు తప్పట్ల శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గుంటకండ్ల జగదీష్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్యు జిల్లా ఇంచార్జి దాసరి శ్రీనివాస్, నకిరెకంటి సైదులు, టిఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామ్, క్రిష్ణ, టిఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి, సందీప్, నకిరేకంటి రాంబాబు, ఒగ్గు గోపి, లక్కపక నాగరాజు, తరుణ్, సోమేశ్వర్, సైదులు, రాజు, మాతంగి కోటమ్మ, జయమ్మ మాణిక్యమ్మ, అక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కిశోరన్న గెలుపుతోనే దళితుల అభ్యున్నతి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్,సింగిల్‌విండో చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో నియోజకవర్గ స్థాయి దళిత సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా దళితులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, దళితబంధు పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.10 లక్షలిస్తున్నారన్నారు.9 ఏండ్లలో దళిత విద్యార్థులను ఉన్నత శ్రేణి విద్యావేత్తలుగా తయారుచేసేందుకు అనేకమైన గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారనిన్నారు. ఆ గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసిస్తూ డాక్టర్లుగా, న్యాయవాదులుగా, ఇంజనీర్లుగా, విదేశీ విద్యను కూడా అభ్యసిస్తూ సమాజాభివృద్ధికి తోడుపడుతున్నారని తెలిపారు.



కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తుందని, పైరవీకారులు బయల్దేరు తారన్నారు.భూములు, రైతులపై కాంగ్రెస్ పెత్తనం వస్తుందన్నారు.కారు గుర్తుకు ఓటేసీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సైదులు, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, అడ్డగుడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య,జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, జెడ్పీటీసీ కడియం ఇందిరా పరమేష్, నాగారం ఎంపీపీ కురం మణి వెంకన్న, శాలిగౌరారం ఎంపీపీ గంట లక్ష్మి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గంట శంకర్, ఎర్ర యాదగిరి, కందుకూరి ప్రవీణ్, అర్వపల్లి మండల గ్రంథాలయ చైర్మన్ పంది యుగంధర్, మోత్కూర్ మండల సర్పంచులఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య,తుంగతుర్తి ఎంపీటీసీ చెరుకు సృజన పరామేష్, బీఆర్ఎస్ నాయకులు బాలెంల బాబుమహజన్, బుషిపాక గణేష్ మాదిగ, ఏసమల్ల సృజన్ కుమార్,ఆకారపు సైదులు, తడకమల్ల రవికుమార్, కొండగడుపులనాగయ్య, సూరారపు యాదగిరి, సీనియర్ నాయకులు యాతాకుల అంజయ్య, బంజరఅర్వపల్లి, గాజుల తిరుమల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించండి

- మరింత పట్టణాన్ని అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం బి ఆర్ ఎస్ భువనగిరి అసెంబ్లీ అభ్యర్థి శేఖర్ రెడ్డి పలు వార్డులలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని. ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని కోరారు. కారు గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఆరు గ్యారెంటీ పథకాలు అమలు కావని కర్ణాటకలో ఐదు గ్యారంటీలు చెప్పి అధికారంలోకి వచ్చి అవి అమలుగాక ప్రజలు అల్లకల్లోలం అవుతున్నారని తెలిపారు. ఆ పరిస్థితి తెలంగాణలో రాకూడదంటే కారు గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి రాష్ట్ర నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్ రావు లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన లేని నాయకులను ఓడించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

రాజకీయాలపై ప్రజా సమస్యలపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులను ప్రజలు ఓడించాలని సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కొండమడుగు నర్సింహ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఆదివారం భువనగిరి పట్టణంలో రోడ్‌షోలో భాగంగా ఆయన ప్రసంగించారు.బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పేడు చేయలేని దుస్థితిలో పార్టీ ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పార్టీలు మారుస్తాడని విమర్శించారు.గతంలో కాంగ్రెస్ నుండి ప్రస్తుతం బీఆర్ఎస్ లో చేరి తిరిగి కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తి అని పేర్కొన్నారు.ఆయన తిరిగి బీజేపీలో ఉంటాడో..బీఆర్ఎస్ లో ఉంటాడో అర్థం కాదన్నారు.బీసీలకు టికెట్ ఇస్తానంటే అతను పారిపోయాడని, బీసీ వ్యతిరేకి అన్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఈ ముగ్గురు కోరుతున్నారని, వీళ్ల ప్రజల బతుకులు నాశనం చేయడానికి పోటీ చేస్తున్నారని తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాలు ప్రజా సమస్యల సామాజిక కార్యకర్తగా అనేక ఉద్యమాలు చేసిన ఘనత సిపిఎం దేనిని పేర్కొన్నారు. ఆ పార్టీ నిలబెట్టిన వ్యక్తిగా ఈ ప్రాంత వాసునని కొండమడుగు నరసింహ తెలిపారు. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉండి అనేక పోరాటాలకు నాయకత్వం వహించానన్నారు. ప్రజలు ఆశీర్వదించి సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రంగుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని ఎన్నారం, కక్కిరేణి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుసుకొని చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచార రథం పై నుండి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ఆశ్వీరాదం తీసుకోవడానికి మీ గ్రామాని వచ్చిన సందర్భంగా నాకు ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారం ఇవ్వాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, ఇతర నాయకులు ఏమాత్రం సిగ్గు, ఎగ్గు లేకుండా అందమైన మాటలతో అబద్దాలను, అసత్యాలను ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. నియంతృత్వ పార్టీని అంతమొందించి, స్వేచ్ఛ రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతులకు, రైతు కూలీలకు, మహిళలకు, కౌలు రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు, ఉద్యోగులకు, కార్మికులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి లబ్ధిదారులకు అందిస్తామాన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, మాజీ ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ విజయ్ కుమార్, నాయకులు పున్న రమేష్, గంగుల వెంకట రాజారెడ్డి, మందడి రవీందర్ రెడ్డి, ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, జేల్లా వెంకటేష్, ఎండి అక్రమ్, పిట్ట రాంరెడ్డి, తదితరులున్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రానున్న ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగులపహడ్ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గెలుపు కోసం శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ రాయలి లక్ష్మీశ్రీనివాస్, సంకరమద్ది నాగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, పుల్లారెడ్డి, రాయి రమేష్, పోగుల జాను, బూరుగు సోమయ్య, గోలి శ్రీను, మామిడి రాములు, మచ్చ బక్కయ్య, మీసాల సోములు, కొండ నాగయ్య, కందుకూరి అంజయ్య, వెంకటయ్య, అశోక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సడన్ బ్రేక్ వేయడంతో కండక్టర్ మృతి

భూదాన్‌పోచంపల్లి: సడన్ బ్రేక్ వేయడంతో కండక్టర్ మృతి చెందిన సంఘటన పోచంపల్లి మండల జలాలపురం పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది స్థానిక ఎస్సై విక్రం రెడ్డి.ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం ఆరు గంటలు 20 నిమిషాలకు పోచంపల్లి నుండి బయలుదేరి దిల్సుఖ్నగర్ వెళ్తుండగా 60 60 మంది ప్రయాణికులుబస్సులో ఎక్కువ ఉండడంతో జలాల్పురం పరిధిలోని నారాయణగిరి సమీపంలో బీహార్ కు చెందిన దాంజీరామ్ బస్సులో నుండి ఒక్కసారిగా దుంకడంతో బస్సు డ్రైవర్ మక్తల సాయికుమార్ సడన్గా బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా ఫుట్ బోర్డు మీద టికెట్లు ఇస్తున్న కండక్టర్ దేవినేని సత్తిరెడ్డి 59 ఒక్కసారి ఫుట్ బోర్డు మీద నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడే పిట్స్ కూడా వచ్చింది వెంటనే అంబులెన్స్ లో మెరుగైన చికిత్స కోసంహైదరాబాద్ కు తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోచంపల్లి హైదరాబాద్ వెళ్లే బస్సులలో ప్రయాణికులు రద్దీ ఎక్కువగా ఉంటుంది ఫుట్ బోర్డు మీద వేలాడుతూ ప్రయాణం చేయవలసి వస్తుంది బస్సులలో ఎక్కువ రద్దీ ఉండటం వల్ల సమయపాలన ఉండకపోవడం వల్ల పోచంపల్లి హైదరాబాదుకు అదుపు బస్సులు నడపాలని ఎన్నిసార్లు ధర్నాలు చేసినప్పటికీ ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకున్న పాపాన పోలే రెండు నెలల క్రితం మంత్రి జగదీశ్వర్ రెడ్డి అదునపు బస్సుల కోసం దిల్సుఖ్నగర్ మేనేజర్ తో మాట్లాడి పోచంపల్లి కి అదునపు బస్సు నడపాలని మాట్లాడినప్పటికీ కూడా బస్సులను పునరుద్ధరించకపోవడం ప్రయాణికులకు విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారింది బస్సులలో ప్రయాణం చేయాలంటే కూడా భయపడేవలసి వస్తుంది బస్సులోనే కండక్టర్ ప్రాణాలు వదిలి పరిస్థితి వచ్చింది. ఇతనికి ఒక కొడుకు భార్య ఉన్నారు హైదరాబాదులోని మనసురాబాద్ నివాసి ఎస్ఐ విక్రం రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు డ్రైవర్ సాయిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.